18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 15 ఏప్రిల్ 2025 | పేజీలు 14

## అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలకు
# మంచి పరిపాలన అందించడానికి కృషి




**134వ జయంతి ఉత్సవంలో జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే**

**జిల్లా కేంద్రంలో పండుగలా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**భారీగా తరలివచ్చి దళిత సంఘాల నాయకులు, కార్యకర్తల నివాళి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలకు మంచి పరిపాలన అందించడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. అంబేద్కర్134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సర్కిల్ లో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

మిగతా 3లో

మాటల్లోనే నిరుద్యోగ సేవ.. అంతా దేక్‌త్తడి

ప్రభుత్వ బడిపంతుళ్లను బలి పశువులుగా..

నేతా"ధికారుల అండదండలతో కోచింగ్ పేరుతో దోపిడీ పర్వం

# ఫ్రాడ్‌ర్!!

ఉద్యోగం గ్యారెంటీ పేరుతో బాహాటంగా తప్పుడు ప్రకటనలు

తానే నెంబర్ వన్ అంటూ ఇతర కోచింగ్ సెంటర్లపై తప్పుడు సంకేతాలు


నిబంధనలు తూచ్.. కూటమి ప్రభుత్వానికి నిలువునా మోసం

పేజీ 4




ఆయన లీడర్ కాదు.. ల్యాడర్ అంతకన్నా కాదు.. "మేజర్ న్యూస్" చెబుతోంది.. ఆయన ఒక ఫ్రాడర్. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోని ఆ కొందరు నేతా"ధికారుల అండదండలతో కోచింగ్ పేరుతో దోపిడీ పర్వం సాగిస్తున్నారు. తాను నిర్వహించే శ్యామ్ కోచింగ్ సెంటర్ కోచింగ్ సెంటరే కాదని అది ఒక ఉద్యోగుల కర్మాగారం అంటూ అక్కడి నుండి మొదలెట్టి అన్ని తప్పుడు మాటలు వల్లే వేస్తూ ప్రభుత్వ నిబంధనలను తూచ్ అని తుంగలో తొక్కి నిరుద్యోగులను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నట్టు తెలిసింది.

అనంతపురం, మేజర్ న్యూస్






అనుసరణీయం...
# అంబేద్కర్ మార్గం

**రాజ్యాంగ నిర్మాత అడుగుజాడల్లో నడుద్దాం**

**నివాళి కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ**

**వాడవాడలా... అంబేద్కర్ జయంతి వేడుకలు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** డా. బీ.ఆర్.అంబేద్కర్ మార్గం అనుసరణీయమని , అగ్రవర్ణాల చేతిలో ఎన్నో అవమానాలకు గురై, పట్టుదలతో ఉన్నతవిద్యను అభ్యసించి, తనలా అణగారిన వర్గాలు అవమానాలకు గురికాకూడదని, తన రాజ్యాంగ ద్వారా భావి తరాలకు దశ, దిశ నిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్. అంబేద్కర్ అడుగు జాడల్లో నడుద్దామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం డా. బీఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా

మిగతా 3లో



విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ.. లక్ష్యం నీరుగారు తోందోచ్?

4లో




## బంకుల్లో
# డొంకలు..!

**ముచ్చటగా మూడు బంకులే సీజ్..**

అక్రమాలు బహిర్గతంకాని బంకులెన్నోనంటూ జనంలో వీడని అనుమానాలు

- మోసపోయింది అమాయకపు వినియోగదారుడే..
- ప్రభుత్వానికి సంబంధిత శాఖల అధికారులకు ఇందులోనూ లాభాలేనా?
- ద్విచక్ర వాహన సగటు జీవికి జరిగిన నష్టాన్ని పూడ్చేదెవ్వరూ?
- పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అక్రమాలపై 'మేజర్ న్యూస్ " ఫోకస

ఏ చెట్టూ లేని ఎడారిలో ఆముదం చెట్టే మహావృక్షం అనే సామెతను తలపించేలా కొందరు విజిలెన్స్ ఉన్నతాధికారులు విధి నిర్వహణ వెలగబెడుతున్నట్లుగా బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పక్కాగా సమాచారం అందించి స్వామి కార్యము స్వకార్యం రెండు నిర్వహించిన ఆ విశ్వసనీయ వర్గాలు ఎప్పటికీ మేడిపండే. ఎందుకు ఇదంతా చెబుతున్నారు అనుకుంటున్నారా అసలు విషయానికి వస్తే పెట్రోల్ బంక్ లో డొంకలు ఒక్కొక్కటి కదులుతున్నాయి.

అనంతపురం, మేజర్ న్యూస్

# అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

**ఎమ్మెల్యే కందికుంట**

**తనకల్లు మేజర్ న్యూస్ :** దళితులకే కాక అన్ని కులాలకు మతాలకు అణగారిన వర్గాలకు ఆదర్శమూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు మండల కేంద్రంలోని అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి భిన్న సంస్కృతులు భిన్న భాషలు ఆచార వ్యవహారాలు అన్నిటిని ఏకతాటిపై నడపడానికి ఆయన రూపొందించిన రాజ్యాంగమే సూచనప్రాయంగా మారి ఎంతోమంది జీవితాల్లో మార్పులతోపాటు హక్కుల సాధన ధైర్యంగా బతకడం నేర్పిందన్నారు.దేశానికే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మానవమేధస్సు కాదని అందుకే ఆయన అందరి మదిలో పూజనీయుడయ్యారన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలైందని ఇంకా 760 సంవత్సరాలైనా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అందరూ పాటించాల్సిందే అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం

## బైక్ నుంచి నగదు దొంగలించిన దొంగ అరెస్ట్



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రం లో గత ఏడాది ఓ రైతు కు చెందిన బైక్ నుండి 3లక్షల నగదు అపహరణకు గురైంది.సంత మార్కెట్ లో మధ్యాహ్నం బైక్ లోని 3 లక్షల నగదును చోరీ చేసిన దొంగ ఎరికిల బండి చిన్న అనే దొంగను నార్పల పోలీసులు సోమవారం అరెస్టు చేశారు.పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శింగనమల సీఐ కౌలుట్లయ్య,ఎస్ఐ సాగర్ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలోని స్థానిక సంత బజారులోని దస్తగిరి బట్టల షాపు దగ్గర వెంకటాంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు నాయుడు అతని భార్య బ్యాంకులో 2024 అక్టోబర్ 5న నార్పల స్టేట్ బ్యాంకు నుండి మూడు లక్షల నగదు డ్రా చేసుకొని ద్విచక్ర వాహనం బ్యాగులో డబ్బు పెట్టి బట్టల దుకాణంలో బట్టలు కొనడానికి వెళ్ళారని తెలిపారు. ద్విచక్ర వాహనం సైడ్ బ్యాగ్ లో ఉన్న 3 లక్షల రూపాయల నగదును దొంగలు చోరీ చేశారు.సీసీ కెమెరాల ఆధారంగా అన్ని కోణాలలో పోలీసులు అప్పటి నుంచి విచారణ చేపట్టారు.సోమవారం ఉదయం 11 గంటలకు రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు నార్పల పెట్రోల్ బంకు వద్ద దొంగ వున్నట్లు గుర్తించి దొంగను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ప్రజలు,రైతులు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా వ్యాపార సంస్థల నిర్వాహకులు అందరూ కూడా దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చోరీని చేదించిన సీఐ కౌలుట్లయ్య,ఎస్సై సాగర్ మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్, రూరల్ డీఎస్పీ వెంకటేశులు ప్రత్యేకంగా అభినందించారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపీపీ పెద్దన్న



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల ఎంపీపీ, జిల్లా ఎంపీపీ ల సంఘాల జిల్లా అధ్యక్షులు ఎంపీపీ పెద్దన్న కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గం జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అసమానతలను తొలగించి అందరూ సమానంగా జీవించాలని అందుకు విశేషంగా కృషి చేశారని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అంబేద్కర్ ఆశయాలను ముందు తరాలకు తెలపాలని పేర్కొన్నారు.

## భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అట్టడుగు వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన యోధుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, మహనీయుని ఆశయాలు దేశానికి ఆచరణీయమని ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ వెలిగొండ నరసింహులు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 34వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా ఆర్ ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, వీఆర్వోలు రాధమ్మ, పెన్నోబులేసు, కృష్ణ కీర్తి, ఉల్లిగప్ప, రెవెన్యూ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో రవి ప్రసాద్ ఏవో శంకర్, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ సిబ్బందితో కలిసి పుష్పాంజలు ఘటించారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత, వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసు సిబ్బందితో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మహనీయుని చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఉరవకొండ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు నంద సమాఖ్య ప్రతినిధులతో కలిసి స్థానిక ఎస్సీ ప్రభుత్వ వసతి గృహంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గృహ నిర్మాణ శాఖ, ఐసిడిఎస్, వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో సిబ్బంది భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కార్యాలయ సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రచించి దేశ అభివృద్ధి కోసంపాటుపడిన

## మహోన్నత వ్యక్తి డా బిఆర్ అంబేద్కర్

### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా గుంతకల్లు పట్టణం నందు అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుమ్మనూరు శ్రీనివాసులు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ భారత పౌరులు సరైన మార్గంలో నడిచి దేశ అభివృద్ధికి పాటుపడాలనే ముఖ్య ఉద్దేశంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాగం రచించడం జరిగింది అని, ఈరోజు ఆయన 135%ఋ% జన్మదినం సందర్భంగా ఆయన్ని స్మరించుకోవడం ఎంతో సంతోషం అని, భారత పౌరులు అందరు అంబేద్కర్ రాజ్యాంగాన్ని పాటించి దేశ అభివృద్ధి కి పాటుప డాలని కుల మతాలకు అతీతంగా అందరు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. అనంతరం గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని బెంచి కొట్టాలలోని విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బివిస్ కృష్ణారెడ్డి, గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు తలారి మస్తానప్ప, గుమ్మనూర్ వెంకటేశులు, పత్తి హిమబిందు, కౌన్సిలర్ ప్రభాకర్, విద్యా రాణి, ఎస్సెల్ రాష్ట్ర నాయకులు జింకల జగన్నాథ్, చికెన్ జగన్, అంజలి, మహదేవ్, మల్లేష్, ఓ చంద్రన్న, దశరథ రామ్, కేవెల్ సీనా వీరేష్, ఫ్రూట్ మస్తాన్, గుజిరి కాజా, పజుల్, గుంతకల్లు పట్టణ, మండల, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రథోత్సవంలో అన్నిటికీ ముందుంటున్న బారికి కులస్తులు

### ప్రతి కార్యక్రమానికి ఐక్యతతో కష్టపడతారు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు చిన్న పని మొదలుకొని పెద్ద పని వరకు ప్రతి పనిని మేము ఉందామంటూ ముందు పడుతూ దేవాలయంలో పనులు చేసుకుంటూ స్వామి భక్తిని చాటుతున్నారు బారిక కులస్తులు. గతంలో ఈ దేవాలయానికి బారిక రామ్మూర్తి ఆధ్వర్యంలో కులస్తులంతా కలిసి దేవాలయ అభివృద్ధికి మేము ఉందామంటూ వచ్చి పనులు చేస్తూ సహకారం అందించేవారు. ఆయన కాలన తీతం అయిన తర్వాత వన్నూరు స్వామి ఆ బాధ్యతలను చేపట్టి ప్రతి ఒక్కరిని ఏకతాటి పైకి తెచ్చి రథోత్సవం వారం రోజులు ముందే గుడి క్లీన్ చేయడం రథాన్ని శుభ్రపరచడం ఇలా ప్రతి పనులు చేసుకుంటూ రథోత్సవం ఉదయం మడుగు తేరు సమయంలో రథం ముందు ముగ్గులు వేసి బలిహారం నైవేద్యం పెట్టి తంతు కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది ఈ కార్యక్రమాన్ని ఈ తరం వారు కూడా అలాగే కొనసాగిస్తూ రావడం విశేషం రథోత్సవ అలంకారానికి దాదాపు 30మంది యువకులు రథం పైకి ఎక్కి చక చక పూల హారాలు వేస్తూ పనులు చేసుకుంటూ అందరి మననలను పొందుతున్నారు ఈ యువకులు. ప్రతి సంవత్సరం చందాలు వసూలు చేసి రథోత్సవం మరుసటి దినమున అన్నదానం నిర్వహిస్తూ ఉంటారు మీరు. దాదాపు గుడిలో ఏ పని చేయాలన్నా వీరే ముందుంటారు. ఆ చిక్కన్నయ్య సేవలో వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆ చిక్కన్నయ్య సేవల్లో ధరించాలి. నిజం చెప్పాలంటే ఈ వారం రోజులు కష్టపడిన వీరికి దేవాలయ కమిటీ వారు సన్మానం చేయాల్సిందే.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం

### బిజెపి ఆధ్వర్యంలో భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బిజెపి ప్రతినిధులు దగ్గుపాటి సౌభాగ్య, మాదినేని లక్ష్మీనారాయణ, మూడ్ కేశవ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం ఉరవకొండ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయుని జయంతిని పురస్కరించుకొని స్థానిక గడియార స్తంభం వద్ద గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ తల వంచి కాదు తల ఎత్తి నిలబడే సమాజం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలగా అభివర్ణించారు. రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల వారికి సమాన హక్కులు కల్పించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను పూర్తిగా మనందరం ముందుకు సాగాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా సభ్యులు సిద్దప్ప, జెట్టి గోపాల్, రమేష్, హరిప్రసాద్ చౌదరి, బెస్త రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయులు అంబేద్కర్

### - తహశీల్దార్ డి ఓబులేసు



గుత్తి, మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఆదర్శనీయులని తహశీల్దార్ డి ఓబులేసు అన్నారు. సోమవారం 134వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శమైన రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అపర మేధావి అని కొనియాడారు. త్యాగం కృషి పట్టుదల నిజాయితీ నిబద్ధత చిత్తశుద్ధి క్రమశిక్షణ అకుంఠిత దీక్షా దక్షితకు అయన నిదర్శనమన్నారు. అయన మేధానిరతికి రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమ పద్ధతిలో నడుస్తున్నాయంటే అందుకు అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఐక్యరాజ్య సమితితో పాటు 132 దేశాల్లో అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నారని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ మెక్కలు నాటారు. అంతేకాకుండా అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని గుంతకల్లు రోడ్డు నందు గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, వీఆర్వో పవన్, వీఆర్ఏ లు సుధాకర్, చిరంజీవి రాంప్రసాద్, యుగంధర్, సుధాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా ఐఈసి కోఆర్డినేటర్ సునీత



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని ఉడేగోళం గ్రామ పంచాయితీని స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ సునీత సోమవారం సందర్శించారు. గ్రామం నందు మురికి నీటి వ్యర్థాల నిర్వహణ, ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, అంగన్వాడీ కేంద్రం, వ్యక్తిగత మరుగు దొడ్లను పరిశీలించారు. గ్రామమును శుభ్రముగా ఉంచుకోవాలని, చెత్త ను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా క్లాప్ మిత్రలకు అందచేయాలని, ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా భూమిలో కరిగి పోయే వస్తువులను ఉపయోగించాలని, ప్రతి ఒక్క ఇల్లు కూడా మరుగుదొడ్డి కలిగి ఉండాలని, అదేవిధంగా మరుగు దొడ్డిని వాడుకలో ఉంచుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం నందు గ్రామ సర్పంచ్ మారుతీ, పంచాయితీ కార్యదర్శి మారుతీ, ఇంజనీరింగ్ సహాయకులు త్రినాథ్, స్వచ్ఛ భారత్ మిషన్ రిసోర్స్ కో ఆర్డినేటర్ దేవరాజు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, క్లాప్ మిత్ర లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అనుసరణీయం...

# అంబేద్కర్ మార్గం

మొదటి పేజీ తరువాయి

నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడన్నారు. అందులో భాగంగానే పీ4 విధానాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టాడని తెలిపారు. రాయదుర్గంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు తో పాటు, అంబేద్కర్ భవన నిర్మాణ బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి కొత్త అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**మెట్టు ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నాయకుల నివాళి :** పట్టణంలోని మెట్టు క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నాయకులు డా. బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు :** డా.బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో వాడవాడలా వేడుకలు నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించి, అన్నదానం చేశారు. అలాగే బీఎస్పీ, సీపీఎం, సీపీఐ నాయకులతో పాటు కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోను అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించి అంబేద్కర్ రాజ్యాంగం విశిష్టత, ఆయన ఆశయాలను కొనియాడారు. అలాగే గ్రామాల్లో సైతం యువకులు అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం గావించి, పూలమాలలు వేసి నివాళుర్పించి, అన్నదాన కార్యక్రమాలు చేపట్టి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలకు మంచి పరిపాలన అందించడానికి కృషి

మొదటి పేజీ తరువాయి

జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి ఎంపి, ఎమ్మెల్యేలు డప్పు కొట్టుకుంటూ జడ్పి వరకు వచ్చారు.అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ లోని డి.పి.ఆర్.సి. సమావేశ మందిరంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి మహోత్సవం సభలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై మొట్టమొదటి పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టాక ఎస్సీల కోసం దాదాపు రూ.20,259 కోట్లకుపైగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ, ఎస్టీలు, బడుగు బలహీన వర్గాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, ఫర్ క్యాపిటల్ ఇన్కమ్ పెరగాలని, బడుగు బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లాలని చెబుతున్నారన్నారు. సమస్యలకు సంబంధించి స్మశాన వాటికల ఏర్పాటు చేసేలా చూస్తామని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి విషయాన్ని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ అంబేద్కర్ గురించి ప్రతిరోజు ఒకసారి ఆలోచించి మనం జీవనం గడపాలన్నారు. ఆయన ఒక బృందానికి, కులానికి లేదా, ఒక దేశానికి చెందిన వారు కాదని, ప్రపంచానికి చెందిన వారు డా.బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని రాసిన తర్వాత ఎన్నో దేశాలలో స్ఫూర్తి పొంది మన రాజ్యాంగం ఎలా ఉండాలని వాళ్ళు రాసి వాళ్ల దేశాన్ని వారు తీర్చిదిద్దుకున్నారన్నారు. ఈ సభలో చాలా విషయాలు మా దృష్టికి సంఘాల నాయకులు తీసుకువచ్చారని, ఇందులో పిజిఆర్ఎస్ కు సంబంధించి తాను, జాయింట్ కలెక్టర్ అర్జిదారుల భూమి వద్దకు వెళ్తామని చెప్పామని, పోయిన వారం నుంచి దానిని మొదలుపెట్టామని, ప్రతివారం తనిఖీ చేస్తామన్నారు. పిజిఆర్ఎస్ ని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలని, అర్జీదారుడు పిజిఆర్ఎస్ రసీదును తీసుకురావాలని, అర్జీలతో పాటు గతంలో ఇచ్చిన అర్జీలు కూడా ఇవ్వాలన్నారు. స్మశాన వాటికల ఏర్పాటుపై దృష్టి పెట్టామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. బదిలీలు, పదోన్నతులలో ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్



పాటిస్తున్నామన్నారు. సబ్ ప్లాన్ కి సంబంధించి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, వేసవిలో ఆయా శాఖలో పరిధిలో సబ్ ప్లాన్ ప్రకారమే నిధులు ఖర్చు అయ్యేలా చూస్తామన్నారు. సివిల్ రైట్స్ డేని ఏప్రిల్ నుంచి ప్రతి తహసిల్దార్, ఎస్హెచ్ఓ నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయని, ఎస్సీలకు ఇంటిపై ఉచితంగా సోలార్ విద్యుత్ ని అందించే ప్రయత్నం చేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, దళితవాడల్లో సిసి రోడ్లు వేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ లో కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేసేలా చూస్తున్నామని, సిఎస్ఆర్ కింద ప్రతి హాస్టల్ లో బట్టలు ఇచ్చేలా ఏర్పాట్లు చేపడుతున్నామని, హాస్టల్ విద్యార్థులకు కాళ్లకు చెప్పులు అందించేలా చర్యలు చేపడతామన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని స్కూళ్లలో సీట్లు పెంచే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల స్వయం ఉపాధి పథకం రుణాలు, ఉపకరణాల పంపిణీని జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే చేపట్టారు. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, జిసిసి స్టేట్ డైరెక్టర్ రమేష్ నాయక్, ఆర్డీఓ కేశవ నాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర రావు, డ్వామా పిడి సలీమ్ భాష, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, దళిత సంఘాల నాయకులు నారాయణస్వామి, ఎల్లన్న, సాకేహరి, కృష్ణమూర్తి, రామాంజనేయులు, డీవీఎంసీ మెంబర్ ఇమామ్, ఆయా శాఖల అధికారులు, ఏఎస్డబ్ల్యావోలు దామోహర్రెడ్డి, రామ్మోహన్, సూపరింటిండెంట్లు వెంకటలక్ష్మి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోళ్ల ప్రసన్న, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మొలకబాల రామాంజనేయులు తెలిపారు. సోమవారం మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో మహనీయుని 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి, గజమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనాథ వృద్ధులకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అనే ఒక గొప్ప ఆయుధాన్ని అందించారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు మనందరం కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఎస్సీ విభాగం నాయకులు గుడిసి రవీంద్రబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్యాంప్రసాద్, వెంకటాం పల్లి ఓబులేసు, దళిత సంఘం నాయకులు సర్వే రాజు, కోళ్ల సుధా, శరత్, స్వామి దాసు, ప్రభాకర్, సద్గురు, శర్మాస్, బీసీ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీన ప్రజలకు న్యాయం జరుగుతుందంటే అంబేద్కర్ చలవే

వైసిపి కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : పేద, బడుగు, బలహీన వర్గాలకు నేటి కాలంలో అంతో ఇంతో న్యాయము జరుగుతుందంటే అది డాక్టర్ బాబా అంబేద్కర్ ముందుచూపుతో రాసిన రాజ్యాంగంతోనే సాధ్యమైంది అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనేకల్ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు మాదిగ దండోరా ఆధ్వర్యంలో కనేకల్లు మండల కేంద్రం కోడి కాలువ దగ్గర గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ అంబేద్కర్ జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వైసీపీ మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ భారత్ రాజ్యాంగ రచించినటువంటి మహానేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రతి ఊరిలోనూ డాక్టర్ బాబా అంబేద్కర్ నీ ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంద్రప్ప, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, ఆది సద్గురు, చంద్రశేఖర్ రెడ్డి, వేమన్న, మారన్న, గోపాల్, దండోరా రామాంజనేయులు మాదిగ, దండోరా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని ఆత్మహత్య చేసుకున్న కొడుకు

### క్షణికావేశంలో ఇంట్లో ఉరేసుకుని మృతిచెందిన యువకుడు కల్యంలో ఘటన



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: ఓ తండ్రి వ్యవసాయ పనులకు రా అని కొడుకుని మందలించినందుకు కుమారుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మండలంలోని కల్యం గ్రామానికి చెందిన ఉడేగోళం సంజీవప్ప, భార్య నింగమ్మ దంపతులకు ఒక కూతురు, ఇద్దరు కొడుకులు సంతానం కాగా, కొడుకు అజయ్ 17 సంవత్సరాల పదవ తరగతి వరకు చదువుకొని ఇంటర్ మధ్యలో ఆపేసి పనికి పోతూ ఉండేవాడని, జేసీబీ పనికి పోతానని తల్లిదండ్రులతో తరచు గొడవపడేవాడని, దీంతో తండ్రి పొలం పనులకు రావాలిని చెప్పేవాడని, ఆదివారం సాయంత్రం 5 గంటలకు తోటలో వేరుసెనగ కాయలు నింపడానికి తల్లిదండ్రులు రమ్మని చెప్పగా మీరు వెళ్ళండి వస్తానని చెప్పి, పొలం పనులకు పోకుండా, ఇంట్లో ఉన్న గరండాకు చీరతో ఉరివేసుకోగా, తల్లిదండ్రులు పొలం వద్దకు వస్తానని చెప్పి రాలేదని, అతని మామను వెళ్లి చూడమని చెప్పగా ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయినాడని, పొలం పనులకు రావడం ఇష్టం లేక క్షణికావేశంలో ఉరివేసుకుని మృతి చెందాడు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆదర్శమూర్తి డాక్టర్ అంబేద్కర్

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన నిర్దేశించిన రాజ్యాంగాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు మహిళా కన్వీనర్ తోట సరోజమ్మ, శోభారాణి, సర్పంచ్ సరస్వతమ్మ దళిత నాయకులు చంద్రప్ప చిన్నప్ప రమణ, రవికుమార్ ఓబులేసు సురేషు నరేష్, నారాయణ, సోంపాలెం నాగభూషణ మహబూబ్ బాషా మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు, తెలుగుదేశం పార్టీ నాయకులు, దళిత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాల విడుదల



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పరిసర ప్రాంతాలు, నివాస గృహాల్లో చిన్నపాటి నిర్లక్ష్యంతో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, వాటి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తే అగ్ని ప్రమాదాలు నివారించు కోవచ్చని ఫైర్ స్టేషన్ అధికారి భీమ లింగయ్య తెలిపారు. సోమవారం స్థానిక ఫైర్ స్టేషన్ లో అగ్నిమాపక వారోత్సవాలను ముఖ్య అతిథి ప్రభుత్వ వైద్యులు ఎన్ వెంకటస్వామి చౌదరి తో కలిసి ఫైర్ స్టేషన్ అధికారి భీమ లింగయ్య లాంచనంగా ప్రారంభించారు. ప్రభుత్వ వైద్యులు ఎన్. వెంకట స్వామి చౌదరి చేతుల మీదుగా అగ్నిమాపక వారోత్సవాల ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. 2025 ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫైర్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణపై పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఎక్కడైనా అగ్నిప్రమాదాలు సంభవిస్తే 101 కు సమాచారం అందించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజి నీరింగ్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పరిపాలన భవనములో ఘనంగా నిర్వహించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డితో పాటు కళాశాల, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వి. వసుంధర, ఆచార్య కే.బి. చంద్ర శేఖర్ రెడ్డి, ఆచార్య దేవకుమార్, డాక్టర్ రామ శేఖర్ రెడ్డి, జోజిరెడ్డి, డి.ఆర్. లు మధుసూధన రెడ్డి, దుర్గా ప్రసాద్, రఘునాథ్ రెడ్డి, భోధన భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వ మానవుడు అంబేద్కర్..!

## - ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే జేసీ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** విశ్వ మానవుడు, ప్రపంచ మేధావి డా. బి.ఆర్. అంబేద్కర్ అని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పూలమాల సమర్పించి ఘనంగా నివాళి అర్పించారు. అలాగే మండల పరిధిలోని బుగ్గ గ్రామం లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి అన్ని అక్కులు రాజ్యాంగంలో పొందుపరిచిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, కూటమి నాయకులు,ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ, సిహెచ్ఓ నాగ రంగయ్య తెలిపారు. సోమవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాకెట్ల కోత మిషన్ కొట్టాలలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ బాల్యవివాహాలతో అమ్మాయిల చదువుతోపాటు భవిష్యత్తు పాడవుతాయని, శారీరక మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. నిర్దేశిత వయసులోపు పెళ్లిళ్లు చేసుకుంటే అమ్మాయిల శారీరక ఎదుగుదల లోపించి రక్తహీనత కలగడం వల్ల ఆ ప్రభావం పుట్టబోయే పిల్లలపై పడుతుందని గుర్తు చేశారు. టీనేజీ ప్రెగ్నెన్సీ రావడం వల్ల బరువు తక్కువ శిశువు జన్మించడం, మృత శిశువులు పుట్టడం, పుట్టాక మరణించడం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని హెచ్చరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని చెప్పారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిర్మూలన చట్టం పట్ల కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. బృణ హత్యలు నేరమని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గర్భంలో ఉన్నది ఆడ శిశువు అయితే అబార్షన్ చేయడం చట్టరీత్యా నేరమని దిశా నిర్దేశం చేశారు. కాలనీలో బాలవివాహాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం పద్మావతి, కుమారి భాయ్, ముకుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం కమలానగర్ లో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవస్థాపక అధ్యక్షుడు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ద్వారా దేశంలో అందరికీ చదువుకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందని లెజెండరీ వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన అణగారిన వర్గాలకోసం అహర్నిశలు శ్రమించారన్నారు. విశ్వ మేధావి అయిన భారతరత్న అంబేద్కర్ జయంతిని భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాలన్నీ, ఐక్యరాజ్య సమితి కూడా ఈ వేడుకలను నిర్వహిస్తోందని ఎలాంటి సమస్య వచ్చిన మన భారత రాజ్యాంగం మార్గం చూపుతోందని అలాంటి రాజ్యంగాన్ని అంబేద్కర్ మనకు అందించి రాజ్యంగా నిర్మాత అయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ దీప్ కిరణ్ రెడ్డి కార్యదర్శి జి. ప్రిసిల్లా , శివ, సభ్యులు జి .నందిత మహేంద్ర , షేక్ చాందిని ,ఈరమ్మ వాసంతి, బోయరాశి, సుశీల ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రా"డర్"!!

▸▸ మొదటి పేజీ తరువాయి







ఆయన మాట విపితే నిరుద్యోగుల సేవా అంటూనే తాను నిర్వహించే కోచింగ్ సెంటర్లకు నిబంధనల విరుద్ధంగా ప్రభు త్వ బడిపంతుళ్లను వినియోగించుకుని బలి పశువులుగా మారుస్తున్నాడని తెలియ వచ్చింది. కోచింగ్ సెంటర్ల నిర్వహణతో ఉద్యోగ కల్పనలో తానే నెంబర్ వన్ అని చెప్పుకుంటూ సొసైటీలో గౌరవ ప్రదంగా నడుస్తున్న ఇతర కోచింగ్ సెంటర్లపై తప్పుడు సంకేతాలు పంపుతున్నారని సమాచారం. ప్రభుత్వం నియమ నిబంధనలకు విరుద్ధంగా కూటమి ప్రభుత్వం నుండి సంక్షేమ ఫలాలు అందుకోవడంలో శ్యామ్ సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు. కేవలం ఆయనకున్న రాజకీయ పలుకుబడి, కొందరు రాష్ట్ర స్థాయిలో ఉన్న ఉన్నతాధికారుల వద్ద సత్సంబంధాలు వెరసి తాను చెప్పిందే ప్రభుత్వ నిబంధనలు అన్నట్లుగా మలుచుకున్నారని తెలిసింది.

### ప్రభుత్వ ప్రాజెక్ట్ దక్కించుకునేందుకు అడ్డదారులు

ఇటీవల కూటమి ప్రభుత్వం నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని తగిన తర్ఫీదు ఇచ్చేందు కోసం కొన్ని కోచింగ్ సెంటర్లకు దాదాపు రూ. 80 కోట్ల వరకు నిధులు కూడా విడుదల చేసింది. ఈ విషయం అందరికీ తెలిసిందే అయితే నిరుద్యోగ అభ్యర్థులకు పోలీసు ఉద్యోగాలు తెప్పించడంలో తానే నెంబర్ వన్ అని చెప్పుకుంటున్న శ్యామ్ ఇప్పుడు ప్రభుత్వ ప్రాజెక్ట్ ( డీఎస్సీ కోచింగ్ నిర్వహణ ) దక్కించుకునేందుకు పడిన అడ్డదారులు వెలుగులోకి వచ్చాయి. కోచింగ్ సెంటర్లో కనీసం మౌలిక వసతులు లేకున్నా, జీఎస్టీ సర్టిఫికెట్ పొందుపరచుకున్న, ఆ శాఖ అధికారులు రూ,10 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించి ఈ కోచింగ్ సెంటర్ ను ఎంపిక చేయడంపై బహిరంగ విమర్శలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని "మేజర్ న్యూస్" తమకు లభించిన విశ్వసనీయ ఆధారాలతో మార్చి 13 మార్చి 15,2025న "లబ్ డబ్బు డబ్బు," "కోచింగ్ క్యాష్ క్యాచింగ్ " అంటూ ఒక కథనాన్ని, కోచింగ్ లాలూఛీ అంటూ మరో కథనాన్ని అందరికీ తెలిసేలా ప్రచురించాము. అయితే ఇది ఓర్వలేని శ్యామ్, "మేజర్ న్యూస్" అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మౌనంగానే అంగీకరించి ఇప్పుడు న్యాయవాది నుండి నోటీసులు పంపడం హాస్యాస్పదం.


ప్రభుత్వ బడిపంతులను బడి ఎగ్గొట్టి నీ కోచింగ్ సెంటర్ కు... ఏ న్యాయవాది చెప్పాడు? మేజర్ న్యూస్ "నేటి దినపత్రిక సూర్య"కు న్యాయస్థానం అన్న, న్యాయమూ ర్తులన్నా, న్యాయవాదులన్న ఎంతో గౌరవం వారికి అంతే విలువ ఇస్తాము. అయితే ప్రభుత్వ నియమ నిబంధనలను ధిక్కరించి, నీకోసం నీ కోచింగ్ సెంటర్ కు పేరు తెచ్చుకోవడం కోసం బాధ్యతగా ప్రభుత్వ బడుల్లో పాఠాలు చెప్పాల్సిన బడిపంతుళ్లను నీ కోచింగ్ సెంటర్లలో ఆన్లైన్ ఆఫ్లైన్ పేరుతో తరగతులు నిర్వహించమని ఎవరు చెప్పారు? శ్యామ్ నువ్వు చేసేదే తప్పు, నీ అడ్డమైన పనులకు అన్యాయంగా అమాయకమైన బడిపంతుళ్ల ను బలి చేయవద్దు అని చెప్పడమే మా బాధ్యత. శ్యామ్ కోచింగ్ సెంటర్ కి వెళ్లి పాఠలు చెబుతున్న కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరే .. .. కూటమి ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రస్థాయిలోని ఉన్నత అధికారులు, హైకోర్టు న్యాయమూర్తులు ఒక్కసారి తమ మొర ఆలకించి శ్యామ్ ఇన్స్టిట్యూట్ యాప్, యూట్యూబ్ చానల్ ను పరిశీలిస్తే... తెలుగు కంటెంట్ గ్రామర్ ఫ్యాకల్టీ సత్యా రమేష్, తెలుగు మెథడ్ అరుణ్ కుమార్, ,జీకే రవి శ్రీకాకుళం, జీకే శ్రీనివాసులు ఒంగోలు,ట్రై మెథడ్ శ్రీనివాస్ నెల్లూరు,

### మ్యాథ్స్ రాంబాబు, సోషల్ మెథడ్ ఆంజనేయులు,

ఫిజిక్స్ హేమంత్ కుమార్ గాలివీడు, వీరే కాకుండా ఇంకా ఆఫ్లైన్ డీఎస్సీ, కానిస్టేబుల్ కోచింగ్ లో చాలామంది ప్రభుత్వ టీచర్లు పని చేస్తున్నారని శ్యామ్ నీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు ఇదంతా అక్షరసత్యం కాదంటావా? మరిన్ని వివరాలను ఈ కోచింగ్ సెంటర్ నిర్వహణకు ముందు నీ ఆస్తులు, ఇప్పుడు నీ అక్రమ ఆస్తులు మొత్తాన్ని సమాజానికి పరిచయం చేస్తామని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.





పెట్రోల్ బంకులను తనిఖీ చేస్తున్న అధికారులు (ఫైల్‌ఫోటోలు)

# బంకుల్లో డొంకలు..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### అనుమానాలకు తావిచ్చేలా.. మొత్తం తనిఖీలు8.. బహిర్గతం కానివి 5, సీజ్ చేసింది మూడే!



విజిలెన్స్ అండ్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అం టూ ఓ నెల కిందట ఉమ్మడి అనంతపురం జిల్లా ఎవిస్పీ కార్యాలయం నుం డి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అందులో స్పష్టంగా ప్రాంతీయ నిఘా అమలు అధికారి వారి సిబ్బంది, లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్తంగా రాష్ట్రస్థాయి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 8 పెట్రోల్ బంకులలో తనిఖీలు నిర్వహిం చాము అని తెలిపారు . అయితే ఆ ఎనిమిది పెట్రోల్ బంకుల్లో మూడు మాత్రమే మోసాలు చేస్తున్నట్లు వాటిని సీజ్ చేస్తున్నామనీ, తదుపరి కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అందులో తెలిపారు. అయితే తనిఖీలు చేసిన ఆ మిగతా ఐదు పెట్రోల్ బంకులు ఏవి అన్నది మాత్రం బహిర్గతం చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక్కడ మరో విషయం ఏమిటంటే ఏడాది నుండి అన్ని వర్గాల ప్రజల జేబులు చిల్లు చేస్తుంటే లేడికి లేచిందే పరుగు అన్నట్లుగా వాటి గురించి ఖచ్చితమైన సమాచారంను అధికారులకు అందించిన వారికి నిజంగా హాట్సఫ్. గతంలో ఇలాగే కొన్నేళ్ల కిందట కూడా కొన్ని పెట్రోల్ బంకులను సీజ్ చేశారు. తదుపరి వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు ఎంత రికవరీ చేశారు, రికవరీ చేసిన మొత్తాన్ని ప్రభుత్వానికి సమర్పించారా నష్టపోయిన వినియోగదారులకు ఏమి లాభం చేకూర్చారు? ఈ తనిఖీల వల్ల లాభం ఎవరికి నష్టం ఎవరికి అన్నది కూడా స్పష్టం కాలేదు. ఏ విధంగా తీసుకున్న నష్టపోయింది మాత్రం వినియోగదారుడే అన్నది సుస్పష్టం. ఇక్కడ మరో విషయం ఏమిటంటే గతంలో సీజ్ అయిన పెట్రోల్ బంకులు ఎంచక్కా ఆ వ్యాపారాన్ని నిలుపుదల చేసుకొని ఆ ప్రదేశంలో అపార్ట్మెంట్ లు నిర్మించేసుకున్నారు అన్నది కొందరికే తెలుసు. వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు అన్నది మాత్రం ఆ శాఖ అధికారులకు మాత్రమే తెలుసు. ఇందులో కూడా ఓ లొసుగు దాగి ఉందని "మేజర్ న్యూస్" కు అందిన సమాచారం. ఆ నిఘా శాఖ అధికారులే తప్పిదాలు చేసిన పెట్రోల్ బంక్ నిర్వాహకులను ఎలాంటి చర్యలు లేకుండా ఉచిత సలహాలతో తప్పిస్తున్నారని వినికిడి. సలహాలు ఏంటి? గతంలో సీజ్ అయినా ఆ పెట్రోల్ బంకులు ఏవి? ఎందుకు విజిలెన్స్ అధికారులు మిగతా ఎన్నో మోసాలు జరుగుతున్నా ( లొసుగులు) ఆ ముఖ్యమైన ప్రభుత్వ విభాగాలపై ఎందుకు దృష్టి సారించడం లేదు అన్న ఎన్నో విషయాలను అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా పాఠకులకు "మేజర్ న్యూస్ "వివరించే ప్రయత్నం చేస్తుంది.

### రీజనల్ విజిలెన్స్ అధికారి ప్రసాద్ మౌనమే అంగీకరమా?

ప్రభుత్వానికి సంబంధించిన పలు ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఉన్నతంగా జిల్లా విజిలెన్స్ అధికారుల దృష్టికి "నేటి దినపత్రిక సూర్య" నెట్వర్క్ బృందం, రాష్ట్ర క్రైమ్ జర్నలిస్ట్ తెలియజేసే ప్రయత్నాలు చేస్తుండగా ఆ పత్రిక ప్రతినిధుల ఫోన్స్‌ను లిఫ్ట్ చేయకుండా ఆ శాఖ అధికారులు బ్లాక్ చేయడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నది ఉన్నట్లుగా సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తున్న "నేటి దినపత్రిక సూర్య" రిపోర్టర్ల ఫోన్ల ను నిఘా విభాగపు అధికారులు ఎత్తకపోవడం ఒకింత బాధాకరం, ఇలాగే ఆ శాఖ అధికారుల తీరులో మార్పు రాకపోతే మాత్రం ఆ శాఖలో జరుగుతున్న తప్పిదాలను సైతం ఉన్నది ఉన్నట్లుగా పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాము.

# ఎస్వీ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఏళ్ల క్రితమే భారత దేశ గొప్పతనాన్ని నలుదిశలా చాటేందుకు ప్రయత్నించిన మహా మనిషి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి కొనియాడారు. సోమవారం స్థానిక ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో సోమవారం రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ భీం రావు అంబేద్కర్ 134 జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు,ఏవో.శ్రీనాథ్,జాతీయ సేవ పథకం పిఓలు జి.ఆనంద్ బాబు,యస్.పురుషోత్తం,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 134జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత నగరంలో బీజేపీ అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీగా అంబేద్కర్ విగ్రహానికి చేరుకుని పుష్పమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, డా.అంబేద్కర్ ప్రోగ్రామ్ జోనల్ ఇంచార్జ్ శాంతకుమార్ సీనియర్ నాయకులు రత్నమయ్య,లలిత్ కుమార్, వెంకటేశ్వరరెడ్డి ,లక్ష్మీదేవమ్మ, అశోక్ రెడ్డి, శివ శంకర్ ,ప్రభు కుమార్,సూర్య, నాగేంద్ర,మలోభులు, మంజునాథ్ నాయుడు, ఈశ్వర్,అంజి బాబు,రవి, చక్రీధర్, దిలీప్,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ కుమార్



సూర్య,మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ కుమార్ ఆచారి నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్ను ఎన్నుకున్నందుకు నామీద ఎంతో నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య,రాష్ట్ర అధ్యక్షులు మారేష్ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రైజింగ్ రాజశేఖర్ గౌడ్ ,యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. బీసీల హక్కుల ప్రయోజనాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

# పెద్దిరెడ్డిపల్లి ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం కూటమి ప్రభుత్వం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన పలువురు టిడిపి నాయకులు పంచాయితీ కార్యదర్శి అరుణ పాల్గొని ప్రారంభించారు అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా త్రాగునీరు అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి బాలాజీ రఘు అడివన్న సోమప్ప పంచాయతీ కార్యదర్శి అరుణ బీచ్గానిపల్లి సర్పంచ్ బాలాజీ వార్డ్ మెంబర్ అక్కులప్ప, జూలారెడ్డి శివ, లక్ష్మీనారాయణ, అశోక్, రాజా రవి, శంకరప్ప, మల్లికార్జున, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టిక ఆహారం అందజేత

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: శిశు గృహ లో ఆశ్రయం పొందుతున్న నవజాత శిశువులకు లాక్టోజెన్ ప్యాకెట్లను మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి ,శిశు గృహం మేనేజర్ దీప్తి వారి సిబ్బందికి అందజేయడం జరిగినది .ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి వారి తండ్రి ముసురు రామస్వామి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం చేశారు.



# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు : ఎస్పీ రత్న

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: సోషల్ మీడియాలో మతాల మధ్య కులాల మధ్య రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రత్న పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి రత్న మాట్లాడు తూ... కదిరిలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మున్వర్ భాష దొంగ పట్టాలు సృష్టించి ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకున్న దానిలో 6 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఆయన రెండు కేసులకు యాంటీస్పేటరీ బెయిల్ తెచ్చుకోగా, బిఎన్ఎస్ఎస్ 35-3 ప్రకారం ఉన్న కేసులో ఆయన్ని ఇన్స్పెక్టర్ స్టేషన్కు పిలిపించారు. ఆయన్ను పలు విషయాల్లో ఇన్స్పెక్టర్ ప్రశ్నించగా, మున్వర్ భాష మతాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం జరిగిందన్నారు. అలా చేయడం మంచిది కాదని ఇన్స్పెక్టర్ చెప్పిన వినలేదని, దానిని రికార్డ్ చేసి సోషల్ మీడియా వేదికగా ఉంచడం జరిగిందన్నారు. అదే కాకుండా మతస్తులను రెచ్చగొడుతూ వ్యవహరించినందుకు కేసు నమోదు చేసి ఆయన్ను రిమాండ్ పంపడం జరిగిందని పేర్కొన్నారు. ఇలా హిందూపురంలో కూడా కేసు నమోదు చేయడం జరిగిందని సోషల్




మీడియా వేదికగా మతాలను కులాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో చట్టాన్ని ఉల్లంఘించి ప్రవర్తించే ప్రతి ఒక్కరిపై నిఘా ఉంచి కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో గ్రూప్ అడ్మిన్లు జాగ్రత్తగా వ్యవహరించాలని, మతపరమైన కులపరమైన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కార్యక్రమంలో కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, సోషల్ మీడియా సీఐ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత మేధావి భారతరత్న అంబేద్కర్

## - చదువే దేశ భవిష్యత్తుకు పునాది - మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం లోని ప్రిన్సిపాల్ ఆఫీసు నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ సరళ, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైద్య విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరగలరని, చదువు మాత్రమే వ్యక్తిగత అభివృద్ధికి, సమాజాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తుందని, ఎన్నో అవమానాలకు గురి అయిన, ఆ బాధను ఓపికగా భరిస్తూ అనుకున్న లక్ష్యం వైపే మనసును కేంద్రీకరిస్తూ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ చదువులు చదువుకున్న, అతి మేధావిగా, ప్రపంచం గర్వించదగ్గ గొప్ప రాజ్యాంగాన్ని రచించిన సృష్టికర్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలు ఈ దేశానికి



ఆదర్శనీయమని, ఇంత గొప్ప వ్యక్తి మన భారతదేశంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమని తెలిపారు. తర్వాత డాక్టర్ భీమావు అంబేద్కర్ ప్రతిమను, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్లు డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ నిహారిక, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పునర్ జీవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్ని మాపక వారోత్సవాలు

## - హాజరైన ట్రైని డిఎస్పి ఉదయపావని, అర్బన్ సీఐ నాగేష్ బాబు

మడకశిర,మేజర్ న్యూస్: అగ్ని ప్రమాదాల పై ప్రజలు అవగాహన కలిగి ఉండి జాగ్రత్తగా ఉంటే ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలుగకుండా చూసుకో వచ్చని శిక్షణ డిఎస్పి ఉదయపావని, అర్బన్ సీఐ నాగేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శిక్షణ డిఎస్పి ఉదయపావని, అర్బన్ సీఐ నాగేష్ బాబు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వేసవికాలం కావడంతో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు., ప్రమాదాలు జరగకముందే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే 101 కు సమాచారం అందిస్తే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పి రక్షిస్తారన్నారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఉపయోగించే పరికరాలను ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమంలో ట్రైని డిఎస్పి ఉదయపావని, పట్టణ సిఐ నగేష్ బాబు, అగ్నిమాపక అధికారి విజయ్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సూర్య ప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారు!

అమడగూరు ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు సూర్య ప్రభ వాహనంపై అమ్మవారిని ప్రత్యేక వాహనం లో అలంకరించారు .ఆలయ ధర్మకర్త పొట్ట పొట్ట పురుషోత్తం రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సూర్య ప్రభ కార్యక్రమాన్ని చీకరేవులపల్లి, రెడ్డివారిపల్లి, నల్లగుట్లపల్లి గ్రామస్తులు ఉత్సవ కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు.మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో పూలు, విద్యుత్ లైట్లతో అలంకరించారు. అమ్మవారు భక్తులకు ఉయ్యాలా సేవ పై దర్శనం ఇచ్చింది.ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాలు నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్తులు భక్తుల కోసం ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసి భక్తి పాటలు, సినిమా పాటలతో భక్తులను హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్దాం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఎస్సీ ,ఎస్టీ ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఫోరం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఫోరంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసుగు రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బళ్లారి ఎర్రిస్వామి, జిల్లా నాయకులు ప్రభాకర్ ,జిల్లా కోశాధికారి దస్తగిరి ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నకోట ప్రభాకర్ ,మంజునాథ్, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు నాగేష్ ,ఎస్సీ ఎస్టీ పరిరక్షణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందారు కుల్లాయప్ప, జిల్లా అధ్యక్షులు లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి అంబేద్కర్

**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** దేశ రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మరియు పోతుకుంట పంచాయతీ ఎస్సీ కాలనీ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి శ్రీ హరీష్ బాబు గారు అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, మరియు ముఖ్యంగా భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన జీవితమంతా సామాజిక సమానత్వం, న్యాయం, మరియు స్వేచ్ఛ కోసం అంకితమయ్యింది. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలి" అని తెలిపారు. అలాగే, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రాతినిధ్యం వహిస్తూ నిరంతరం పని చేస్తూ, సమానత్వ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న చిగిచర్ల అదెప్ప, సాకే రామాంజినేయులు మరియు సాకే చంద్ర మహేష్ గార్లను సభలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు ఓబులేసు, గిర్రాజు నగేష్, మైనార్టీ నాయకులు నబీరసుల్, పోతుకుంట రాజు, నారప్ప, జూటూరు వెంకటేష్, మిరియాల అంజి, రాధమ్మ, భాను, శారదమ్మ, నాగరత్నమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొద్దికాలం ముందు ప్రభుత్వం నుండి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డ్స్ అందుకున్న టీచర్ కృష్ణప్పకు, డిఆర్డిఏ సెర్ప్ శాఖ నుండి సీసీ, పి నరసన్న కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా దళిత సంఘం నాయకులు సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప లు హాజరైనా ప్రతి ఒక్కరికి టీచర్ క్రిష్టప్ప, నరసన్న కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నకు మండలంలోని దళిత సంఘం నాయకులు, బహుజనులు పాల్గొన్నారు.

## కుల వివక్షపై పోరాటం చేసిన అంబేద్కర్

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఆర్థిక వేత్త రాజనేతజ్ఞుడు అలుపెరుగని పోరాట యోధుడు మహనీయులు భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని పలువురు ఆయనను కొనియాడారు. వారు మండలంలోని పందిపర్తి గ్రామంలో సర్పంచ్ ఆధ్వ ర్యంలో బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పందిపర్తి గ్రామ సర్పంచ్ ఎర్రమ్మ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి

**-నివాళులర్పించిన టిడిపి నేతలు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో గల కళాజ్యోతి సర్కిల్లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య మాట్లాడుతూ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నేటి యువతకు ప్రజలకు స్ఫూర్తిదాయకమని అంబేద్కర్ సేవలను కొనియాడారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.** ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా పలు వ్యాధులతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న 19 మందికి రూ. 6,26,664/ విలువగల చెక్కులను తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని బీసీ భవన్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జన్మదిన సందర్భంగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పెనుగొండ పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసాంఘిక సంక్షేమ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**హిందూపురం మేజర్ న్యూస్ :** – మున్సిపల్ పరిధిలోని మొతుకపల్లి గ్రామం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు పట్టణ బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, ప్రజలు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు కరణం నాగేష్ బాబు , ఎంపీటీసీ చంద్ర శేఖర్ రెడ్డి ,యువ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్ , అంబేద్కర్ జీవిత విశేషాల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవికుమార్, లక్ష్మి,సునీల్ ,ఫక్రుద్దీన్,అశ్వతప్ప, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## నసనకోటలో రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు





**రామగిరి మేజర్ న్యూస్:** బహుజన వర్గాల ఆశాజ్యోతి , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి శుభ సందర్భంగా మండలంలోని నసనకోట గ్రామంలో మండల సీనియర్ నాయకులు రామగిరిమాజీ జడ్పిటిసి రామ్మూర్తి నాయుడు , టిడిపి నాయకులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేసి ఘన నివాళులర్పించారు. అలాగే రామగిరి పేరూరు కుంటిమద్దిలో కూడా బిఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు మాజీ ఎంపీటీసీ దుర్గప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ శంకరప్ప, శ్రీరాములు సి. సుధాకర, కట్టు బడి రామాంజనేయులు,%౦% ఆంజనేయులు, రామకృష్ణ , డి.ముత్యాలు,కట్టబడి లింగన్న, డ్రైవర్ నారాయణ స్వామి డ్రైవర్ మురళి, బోయగడ కుళ్ళయప్ప , రామగిరి టిడిపి నాయకులు , కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ , మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, గుర్రం శ్రీనివాసులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ వై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితురాలికి సహాయం

**-అండగా నిలిచిన మంత్రి సత్యకుమార్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలంలోని ఓబుళ నాయునిపల్లి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో స్థానిక నివాసితురాలు కొల్లి అనిత ఇంట్లో తీవ్రమైన నష్టం సంభవించింది. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో, సోమవారం డిప్యూటీ తహసిల్దార్ అనిత ని ప్రత్యక్షంగా కలిసి ప్రభుత్వ పరంగా నిత్యవసర సరుకులను అందజేశారు. అదేవిధంగా, అనిత కుమార్తె ఇంజనీరింగ్ పూర్తి చేసిన సంగతి తెలుసుకున్న మంత్రి , ఆమెకు తగిన ఉద్యోగ అవకాశాన్ని కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**-అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి**



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నతుడు అని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని స్థానిక ఎంపీడీవో అశోక్ నాయక్ తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక గర్ల్స్ హాస్టల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన స్థానిక బాలికల హాస్టల్ వార్డెన్ శ్యామల, ఎస్సీ హాస్టల్ బాలుర వార్డెన్ శంకరప్ప, ఎంపీడీవో అశోక్ నాయక్, డి వి ఎం సి మెంబర్ జి.ఈశ్వరయ్య,సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అశోక్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించడం లో ముఖ్యపాత్ర వహించాడన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ 135వ జయంతి కార్యక్రమం

**రాజ్యాంగ నిర్మాతకు నివాళులు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్** :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ 135 జయంతి వేడుకలు బత్తలపల్లిలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ప్రజా సంఘాల నాయకులు కలిసి ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ కాలనీలో స్థానికులు, యువకులు ముందుగా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పూల మాలలు వేసి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ ముఖ్యఅతిథిగా ఎస్సై గోవింద పాల్గొని రెండు చోట్ల కేక్ కట్ చేశాడు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ కుమార్, మాల్యవంతం రాంప్రసాద్, అక్కి మురళి, దండోర్ లక్ష్మన్న, ఏకలవ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీకాంతమ్మ, ఎంపీటీసీ రామంజి, శ్రీకాంత్, రామాంజనేయులు, జయరాములు, అక్కిం తిరుపాలు, రాజు, తదితరులున్నారు.

## కోడిగెనహళ్లిలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండల వ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కోడిగెనహళ్లి గ్రామ పంచాయతీలో ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి అరుణ సకమ్మ ప్రవీణ్ రెడ్డి గిరి సచివాలయ సిబ్బందితో సహా పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి అరుణ మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతి ఆయనను సమాజాన్ని మెరుగు పరచడానికి ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకునే రోజు. అలాంటి గొప్ప వ్యక్తి మన దేశంలో జన్మించినందుకు మనం గర్విస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని పలు బీసీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్లో, హాస్టల్ లో తెలుగుదేశం కార్యాలయాలు, ఆటో యూనియన్ల ఆధ్వ ర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహిం చారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి తెలుగుదేశం కార్యాలయంలో మాజీ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్ తెలుగుదేశం మండల కన్వీనర్ విజయ్ కుమార్, ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బొమ్మయ్య, వెంకటాద్రి, కోట్లపల్లి జగన్ , రామయ్య , సుబ్బరాయునిపల్లి సతీష్ , ఆకుల కుల్లాయప్ప, శివప్ప అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతేకాక పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద శ్రీ సత్యసాయి భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు మారుతి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు ప్రధాన కార్యదర్శి బ్యాల్ల అంజి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రంగప్ప ,ఆటో యూనియన్ నాయకులు డ్రైవర్లు ప్రసాద్ నాయక్, జయరాం నాయక్ ,తిరుపల్ నాయక్ రమేష్, భాష ఓబులేష్ నాయక్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: మానవ హక్కుల పరిరక్షణ సమితి హిందూపురం డివిజన్ చైర్మన్ నంద కుమార్, వర్కింగ్ చైర్మన్ శంకరప్ప, కార్యదర్శి శివన్న, సహకార్యదర్శి నాగరాజు ప్రసాద్, సలహాదారులు ముని రంగడు ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ కమిటీ యందు డాక్టర్ అంబేద్కర్ కీలకపాత్ర వహిస్తూ అద్భుతంగా భారత రాజ్యాంగాన్ని రచించారు. డాక్టర్ అంబేద్కర్, బడుగు బలహీన,వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. తదుపరి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు మిఠాయిలు పళ్ళు పంచారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నేత ఓ బి సి రాష్ట్ర నాయకులు కె.వెంకటాచలపతి, డాక్టర్ లోకేంద్రనాథ్, ఆర్టీసీ జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు నవీన్, ఆర్టీసీ శివప్ప, నిత్యానంద్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్




ఎన్ పి కుంట: మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి నాయకులు కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గౌకనపల్లి ఎస్ సి కాలనీలో సహపంక్తి భోజనాలు, పంచె, చీర, టవలు వితరణ చేశారు భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థికవేత్త, న్యాయకోవిధుడు, భారతరత్న, బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ సమ్మాన్ అభియాన్ 2025 బిజెపి జిల్లా కో కన్వీనర్ షేక్ సమీవుల్లా అధ్యక్షతన గౌకనపల్లి గ్రామంలోని ఎస్ సి కాలనీలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఆయనకు నివాళులు అర్పించి అక్కడే వంట వార్పు సహపంక్తి భోజనాలు , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ పి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కుళ్ళాయప్ప హాజరై కాలనీ వాసులకు పంచె, టవాలు, చీర వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు షేక్ మహబూబ్ బాషా, మొగల్ షమీవుల్లా, దరిశా గంగులయ్య, దరిశా సుబ్బారాయుడు, దరిశా వెంకటేష్, సోమగిరి లోకేష్, సుబ్బయ్య, నాగభూషణ, నారాయణ, నారాయణ, యాకోబు, ఆటో గంగరాజు, కిరణ్, చిన్న, బద్రీ, కాలనీ వాసులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



నల్లచెరువు మేజర్ న్యూస్ : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను వైయస్సార్సీపి మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయంగా నిలిచిపోతుందని. భారతదేశ%శీ% గొప్ప ప్రజాస్వామ్య. గణతంత్ర. లౌకిక రాజ్యంగా. వికసించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అమోఘమని కొరియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తు చేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని. స్మరించుకున్నారు.ఆయన సూచించిన మార్గంలో ముందుకు వెళ్లి ఆశయా సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలేపల్లి తండా సర్పంచ్ హైటెక్ రమణ. మాజీ ఆలయ చైర్మన్ ఆనంద్ రెడ్డి. శంకర్ రెడ్డి. వెంకట్ రెడ్డి.పొలం సూర్య శేఖర్ రెడ్డి. మైనారిటీ నాయకులు నజీర్. రఫీ. ఆదిమూర్తి. కళ్యాణ్. మహేంద్ర. షామీర్. నరేష్. రమణ.సక్కుర్. సాదిక్. రియాజ్. చంద్ర రెడ్డి. బికారి. కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### – హాజరైన నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఈ రలక్కప్ప, నాయకులు

**మడకశిర మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తోలుతగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ రలక్కప్ప మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను వారు కొనియాడారు. నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. సర్వసమానత్వానికి కృషి చేసిన మహనీయుడుగా పేర్కొన్నారు. . దేశానికి అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఒక్కలిగా సంఘం అధ్యక్షులు రంగేగౌడ్, రాష్ట్ర బీసీ సెల్ కార్య దర్శి సత్య నారాయణ,జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి,జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజు, కో ఆప్షన్



నెంబర్ ఎస్ ఎన్ కృష్ణమూర్తి , గౌడనహళ్లి సర్పంచ్ హనుమంతప్ప, మెలవాయి ఎంపీటీసీ తిప్పేస్వామి, ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు వసీం బేగ్, నాయకులు, కురుబ శేషాద్రి, నాగభూషణ్ రెడ్డి, టీడీపల్లి రంగనాథ్,రాణా ప్రతాప్ రెడ్డి, నరసింహ, జక్కేపల్లి హరి,మల్లేష్, సికిందర్, ముస్లిం ఐక్యవేదిక పట్టణ అధ్యక్షులు జబి ఉల్లా, మంజు,మధు, ఎంజీరప్ప, చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఎన్ పీ కుంట:** మేజర్ న్యూస్ : మారుమూల గ్రామాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుక లు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ దేవేంద్ర నాయక్ ఎంపీడీవో ఆఫీస్ నందు ఈ ఓ ఆర్ డి బిజెపి నాయకులు భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న అవార్డు గ్రహీత డా. బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దేవేంద్ర నాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. దిగువ గూటిబైలు గ్రామంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి కేక్ కట్టింగ్ గ్రామస్థుల మధ్య చిన్న పిల్లల మధ్య జరుపుకున్నారు వారు దేశ ప్రజలకు చేసిన సేవలను గురించి భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరములు వివరించారు

## తలుపులలో ఘనంగా అంబేద్కర్ జయంతి



తలుపుల మేజర్ న్యూస్ మండల కేంద్రంలో స్థానిక మూడు రోడ్ల కూడలి నందు సోమవారం అంబే ద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఐడియాలజీ ఫాలోవర్స్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతినీ ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె .అంజన్ బాబు, సీనియర్ పాత్రికేయులు రవి, ఈశ్వరయ్య, ఎద్దుల రాముడు, విలేఖరి మదన్, అంజి, హసన్, సిద్దయ్య, నాగరత్నం, కేశవయ్య, హుస్సేన్ భాష, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..



కదిరి మేజర్ న్యూస్... కదిరిపట్టణంలో బిజెపీ పట్టణాధ్యక్షుడు పిట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కదిరి మాజీ శాసనసభ్యులు ఎం ఎస్ పార్థసారథి.,రాష్ట్ర బీజేవైఎం రథసారధి మిట్ట వంశీకృష్ణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.తలుపులు గంగాధర్,జిల్లా నాయకులు కేశవరెడ్డి పాల్గొని డా. బి.ఆర్. అంబేద్కర్ ఘన నివాళు లు అర్పిస్తూ, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాదిక్ భాషా,రాష్ట్ర ఆర్గానిక్ సెల్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్,బిజెపి నాయకులు కడపల సోమశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్ ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆనంద్, వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమివుల్లా,కొత్త రమేష్ బాబు,నంది శెట్టి బాబు , ఖద్దరు వెంకటరమణ ,వెంకటేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి హరీష్ ,దస్తగిరి, చలపతి , గోవింద నాయక్, శ్రీనివాసులు నాయకులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశాయాలు కొనసాగిస్తాం



కదిరి మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగి స్తామని. కదిరి డిపో నందు నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియేషన్ ఆఫీసులో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహిం చినారు. కార్యక్రమం నకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.రమణ హాజరై ప్రసంగించినారు. పౌరులకు అన్ని హక్కులు కల్పించి, అందరివాడుగా అంబేద్కర్ నిలచినాడని కొనియాడినారు. వారి ఆశయ సాధనలో ఎన్.ఎం.యు.ఎ పనిచేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమములో రిటైర్డు ఉద్యోగులు హరిమోహన్, నరసింగరావు, బాష, శేఖర్, ఉద్యోగులు భాస్కర్, డి.లక్ష్మీనారాయణ, రవీంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి స్ఫూర్తి భారత రాజ్యాంగం

## – భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.రత్న పాల్గొని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి అంబేద్కర్ గారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రపంచానికి స్ఫూర్తి భారత రాజ్యాం గం అని , రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారు అన్నారు ఉన్నత విద్య అపారమైన అనుభవం అనేక దేశాల సంస్కృతుల అధ్యయనం న్యాయ సూత్రాలపై అవగాహన మొదలై న అంశాలు భారత రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ కు ఎంతో దోహదం చేశాయన్నారు. స్వేచ్ఛ సమానత్వం అనే రెండు కళ్ళను రాజ్యాంగం మనకు ప్రసాదించిందిని వివిధ దేశాల నుంచి మంచి



విషయాలను క్రోడీకరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనలో పొందపరచారు. రాజ్యాంగం లోని 23 24 25 ఆర్టికల్స్ సామాజిక సంస్కృతిక మత స్వేచ్ఛను సూచిస్తాయన్నారు. డా. అంబేద్కర్ బాల్యంలో తీవ్రమైన వివక్షను ఎదుర్కొన్నారని, అయినప్పటికీ అకుంఠిత దీక్ష, పట్టుదలతో ఉన్నత విద్య అభ్యసించారన్నారు. అంటరానితనం, అస్పృశ్యత, సామాజిక అసమానతలు పోగొట్టిన మహోన్నతమైన వ్యక్తిగా అభివర్ణించారు. రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు దిశానిర్ధేశకుడిగా చరిత్రలో నిలిచారని స్మరించుకున్నారు. అంబేద్కర్ మొదట న్యాయశాఖ మంత్రిగా పనిచేసినప్పుడు హిందూ వివాహ చట్టం తీసుకువచ్చారని మహిళలకు సమాన హక్కులు అవకాశాలతో పాటు సమాన ఆస్తి హక్కు మొదలైనవన్నీ కల్పించబడ్డాయన్నారు. నవభారత నిర్మాతగా సాంఘిక సంస్కర్తగా గొప్ప విద్యావేత్తగా డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ దేశంలోనే ప్రతి పౌరుడికి స్ఫూర్తిదాయకమన్నారు.కాన్ఫరెన్స్ హాల్లో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత విశేషాలను డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శించారు. అదేవిధంగా ఏ ఆర్ ఏఎస్ఐ శ్రీరాములు బృందం చేత .. అందుకో దండాలు బాబా అంబేద్కర్ అనే పాటను ఆలపించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ తో పాటు , ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు , మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ ఐ లు మహేష్ వలి, డి సి ఆర్ బి ,సైబర్ సెల్ సిఐలు శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు వీరన్న వెంకటేశ్వర్లు ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ప్రముఖ ప్రజ్ఞాశాలి : జాయింట్ కలెక్టర్..

## – అంబేద్కర్ సామాజిక ప్రజాస్వామ్య తత్వవేత్త.. ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే ఒక దీటైన రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కి దక్కిందని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు పుట్టపర్తిలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలుర వసతి గృహంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నేడు స్వేచ్ఛ వాయువులు పొందుతున్నామంటే అది అంబేద్కర్ కృషి ఫలితమే అన్నారు.ఒక సాధారణమైన కుటుంబంలో పుట్టి మహాత్మ జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచారన్నారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, కేవలం బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ వర్గాలకు మాత్రమే చెందిన వ్యక్తి కాదన్నారు. ఆయన



గొప్ప న్యాయ శాస్త్ర కోవిదుడని, దేశంలోని స్థితిగతులను అవగాహన చేసుకుని అందరికీ మేలు జరిగే విధంగా రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని, వివక్షతను, అసమానతలను తొలగించిన మహనీయులన్నారు. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరికి నిర్బంధ ఉచిత విద్య ద్వారా మానసిక వికాసం లభిస్తుందని, దేశం అభివృద్ధి చెందుతుందని ఆనాడే గ్రహించిన అంబేద్కర్ దాన్ని రాజ్యాంగంలో పొందుపరచడం ఆయన దార్శనికతకు నిదర్శనమన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. జాయింట్ కలెక్టర్,ఎమ్మెల్యే వసతి గృహం నందు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. వసతి గృహ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : కలెక్టర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థినీలు బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సూచించారు సోమవారం అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ లో గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం 1, 2ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న భారత రాజ్యాంగ నిర్మాత, "భారతరత్న" డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వయంగా ప్లేట్ పెట్టుకొని వడ్డించుకుని విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అక్కడున్న రెండు బాలికల వసతి గృహాల్లో చెరొక వసతి గృహంలో విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీలు బాగా తిని ఆరోగ్యంగా ఉండాలని, క్రీడలు ఆడాలని, ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవాలన్నారు. ప్రతిరోజు డైరీ రాయాలని



సూచించారు. ఇక్కడ చదివింది ఐదు, పదేళ్ల తర్వాత మీకు గుర్తుంటుందని, భవిష్యత్తులో బాగా ఉపయోగపడుతుందని, అందరూ బాగా చదువుకోవాలని, అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు. అంతకు ముందు విద్యార్థినీలతో జిల్లా కలెక్టర్ సరదాగా మాట్లాడారు. వారిలో స్ఫూర్తినింపారు. మీరు ఎప్పటి నుంచి హాస్టల్ లో ఉంటున్నారు, ఇక్కడ మీరు ఏం చేస్తారు, హాస్టల్ ఎలా ఉంది, స్టడీ అవర్స్ లో చదువుకుంటున్నారా, ఇష్టమైన, కష్టమైన సబ్జెక్టులు ఏవి, మీ ఫేవరెట్ ఫుడ్ ఏంటి, ఎవరితోనైనా గొడవ పడుతున్నారా, పెద్దయ్యాక ఏమవుతారు, తదితర వివరాలను విద్యార్థినీలతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి మంచిగా చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనా యుడు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక, ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి, హాస్టల్ వార్డెన్లు అనిత, వసంత, మాధవి విద్యార్థినీలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## – నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు.నగర పాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డి తో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజం మార్పు కోసం పేదరిక నిర్మూలన కోసం బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం కులవివక్ష కు వ్యతిరేకంగా సమానత్వం వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,సాకే చంద్రలేఖ, రహంతుల్లా, రాజేశ్వరి,ఈఈ షాకిర్ హుస్సేన్,వైసీపీ నాయకులు కుళ్లాయి స్వామి తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అవకాశాలను అందిపుచ్చుకోండి





**-ఇష్టమైన కోర్సులు ఎంచుకోండి**
**- మీ విద్యాభివృద్ధికి నేను అండగా ఉంటా**
**- ఇంటర్ విద్యార్థులతో ఫోన్ లో మాట్లాడిన మంత్రి సత్యకుమార్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్తి కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాయి కృప జూనియర్ కళాశాల, వాసవి జూనియర్ కళాశాల, పలు కళాశాల విద్యార్థులను సోమవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఫోన్ లో విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలను పంచుకున్నారు. ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించినందుకు విద్యార్థులందరికీ శుభాకాంక్షలు చెపుతూ ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలను సాధించాలన్నారు. విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషించిన అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంత్రిగారు అభినందనలు తెలిపారు. విద్యార్థులు తాము చదవదలచుకొనే కళాశాలల్లో చేరడానికి తాను సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, సాయి కృప జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం రెడ్డి, వాసవి జూనియర్ కళాశాల ఇంచార్జ్ శివ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్‌కు ఘన నివాలర్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి నియోజకవర్గ టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూల మాల వేసి ఘన నివాలర్పించారు.అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీభావుని దేశసేవను స్మరించుకుందాం, దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య,ఎంపీడీఓ భాస్కర్ ,టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ,రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు,టిడిపి జిల్లా నాయకులు గోరంట్ల మారుతీ నాయుడు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూ ర్తి,నాయకులు జీసీ బాబు,శ్రీరామిరెడ్డి,చిన్న ఆంజనేయులు,బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి,చెంద్రాయుడు యాదవ్ ,సామల మధు,అనిల్ కుమార్ యాదవ్ ,కాయల రమణ యాదవ్ ,మాసుల చంద్ర,ఏర్రిస్వామి,బోయ సత్య,మిట్లా పవన్ , సాకే అనిల్ కుమార్ ,చిన్నజలాలపురం కుళ్ళాయప్ప,పెద్దన్న,సుధా,అట్టే ధను, బ్యాళ్ళ నాగేంద్ర,దాసరి గంగాధర,రాజేంద్ర,బెస్త నారాయణ స్వామి,కాయల మహేష్ యాదవ్ ,సురేష్ యాదవ్ ,రాజాబాబు, శివ,శంకరా,నన్నుసాబ్ మరియు వివిధశాఖల అధికారులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణం లో బిజెపి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం మనకందరికీ ఆదర్శం అని భారత దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందంటే ఆయన రాజ్యాంగమే కారణమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్,పార్థే సునీల్,రాజశేఖర్,సునీల్ కుమార్,సడ్లపల్లి కిష్టప్ప,లక్ష్మి నారాయణ,సుధాకర్, చెన్నరాయుడు, వెంకటరమణ,వెంకటేష్, గంగారాం,ఇందాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిటీఎఫ్ ఆధ్వర్యంలో
## అంబేద్కర్ జయంతి వేడుకలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి పాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, నాయకులు రామ్మోహన్, నారాయణస్వామి, తిప్పేస్వామి, శ్రీనివాసులు, ఓబన్న, ధనుంజయ, నజీర్, శ్రీనివాస్, రంగా నాయుడు, సుంకన్న కురుబ రవి, నాగరాజు, మధుసూదన్, మునిస్వామి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# చదువుకు పేదరికం అడ్డుకాదు.

**- విద్యార్థినీలను అభినందించిన**
**ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..**



**గుడిబండ, మేజర్ న్యూస్:** ఇంటర్ ఫలితాలలో రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలిచిన గుడిబండ గురుకుల కళాశాల 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అభినందించారు.
మండల కేంద్రంలో ఉన్న గురుకుల కళాశాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం వారు కళాశాలకు వెళ్లి,ఇంటర్ ఫలితాలలో మొదటి స్థానంలో నిలిచిన జిఎస్ తాండ కు చెందిన కవితా బాయ్ బైపీసి 982 మార్కులతో పాసైన విద్యార్థినిను వారు అభినందించారు. కళాశాలకు అదేవిధంగా నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చిన కళాశాల ప్రిన్సిపల్ ను, కళాశాల సిబ్బందిని కూడా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ , జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, టి ఎన్ టి యు సి మడకశిర అధ్యక్షుడు రాజు, కె ఎన్ పల్లి సురేష్ ,క్లస్టర్ ఇన్చార్జులు లక్ష్మీ నరసప్ప, భీమ్ రాజు, ఎంపీటీసీ, శశిధర్, షబ్బీర్, కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంధం ఉరుసు ప్రారంభం

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** మండలంలోని లక్ష్మం పల్లి గ్రామంలో పక్కిరప్ప స్వామి గంధం ఉరుసు ఉత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఒకప్పుడు గ్రామంలో ప్లేగు కలరా వ్యాధి వ్యాపించడంతో ఆ వ్యాధిని బాగు చేయుటకు పకీరప్ప స్వామి గుర్రంపై వచ్చి ఇక్కడి ప్రజలను ధైర్యవంతులుగా చేసి వ్యాధి నిర్మూలనకు పాటుపడినట్లు చరిత్ర ఉంది. అందులో భాగంగానే పక్కిరప్ప స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా ఇక్కడ నిర్వహించడం ఆనవాయితీగా మారింది. రెండు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలు ఎంతో వైభవంగా ఇక్కడ ప్రజలు నిర్వహిస్తున్నారు

## ఎస్సీల స్వయం ఉపాధికి పచ్చ జెండా

**- సోమవారం నుండి ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గాలకు రాయితీలపై స్వయం ఉపాధి రుణాల మంజూరుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14వ తేదీ నుంచి అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నారు. సేవలు, రవాణా, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యమిస్తున్నారు.

**అర్హతలు** 21 –50 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులు. తెలుపు రేషన్ కార్డు, కుల, ఉపకుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులతో ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. రవాణా పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సంబంధిత అధికారులు చెబుతున్నారు. దరఖాస్తుదారులకు మండల, పట్టణ స్థాయిలో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హతల మేరకు ఎంపిక చేస్తారు.

**రాయితీలు ఇలా** – ఐ ఎస్ బి సెక్టారు టైపు – 1 లో రూ.2.50 లక్షల నుంచి రూ.2.95 లక్షల వరకు రుణాలు ఇస్తారు. దీనిలో రాయితీ రూ. లక్ష వరకు ఉంటుంది. లబ్ధిదారుని వాటా 5 శాతం.

**- ఐ ఎస్ బి సెక్టారు టైపు -** 2 లో రూ.3.10 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలను 40 శాతం రాయితీతో మంజూరు చేస్తారు. బ్యాంకు రుణం 55 శాతం. లబ్ధిదారుని వాటా 5 శాతం.

**- ఐ ఎస్ బి సెక్టారు టైపు -3** లో రూ.20 లక్షల రుణాన్ని రూ.8 లక్షల రాయితీతో ఇస్తారు. ఈవీ బ్యాటరీ చార్జింగ్ యూనిట్ ఏర్పాటుకు ఈ రుణం మంజూరు చేస్తారు. రుణం 55 శాతం. లబ్ధిదారుని వాటా 5 శాతం.

– రవాణా పథకంలో రూ. 3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలను 40 నుంచి 50 శాతం రాయితీతో మంజూరు చేస్తారు. బ్యాంకు రుణం 55 శాతం కాగా లబ్ధిదారుని వాటా 5 శాతం.– వ్యవసాయ పథకం కింద రూ.10 లక్షలకు రూ.4 లక్షల రాయితీతో ఐదుగురు సభ్యుల బృందానికి డ్రోన్లు మంజూరు చేస్తారు. లబ్ధిదారుల వాటా 5 శాతం కాగా మిగిలినది బ్యాంకు రుణం.

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండలం నార్సింపల్లి, వెంగలమ్మ చెరువు అటవీ ప్రాంతాల్లో నాటు సారా తయారు ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడులు చేశారు. నార్సింపల్లి అటవీ ప్రాంతంలో ముగ్గురు, వెంగళమ్మ చెరువు అటవీ ప్రాంతంలో ఒకరిని, మొత్తం నలుగురిని అదుపులో తీసుకున్నారు.వారి వద్ద నుండి నాటు సారా తయారీకి ఉంచిన 630 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 4 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమములో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అనంతపురము రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో దివాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిపి గుజ్జుల వరలక్ష్మి, జెడ్పిటిసి జూటురు చంద్రకుమర్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఏపీ ఎస్సీ,ఎస్టీఎంప్లాయిస్ వెల్ఫేర్అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి రాజా రమేష్,శాంతి ముని,ప్రకాశ్ బాబు,సునీల్ కుమార్, స్వరూప్,నరసింహులు,రామంజినమ్మ ,ఆంజనేయులు,మనోహర్,నాగరాజు, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నగరంలో బైకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కలగలిపిన దేశంగా వెలుగొందడానికి అంబేద్కర్ చూపిన మార్గమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ , ఎంఈఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నాగభూషణ, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీనా మాదిగ, నాయకులు అశోక్ కుమార్, వై.రామన్న, వెంకటేశులు, మీసాల నాగభూషణ, ఓబులేసు, సోమలదొడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కక్కలలపల్లి పంచాయతీ కార్యాలయంలో

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల పరిధీలోని కక్కల పల్లి గ్రామ పంచాయితీ సచివాలయంలో డా.బిఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను సోమవారం సర్పంచ్ కృష్ణయ్య అధ్యక్షతన కక్కల పల్లి క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి యు. హీదయతుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో పాటు సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్మికులు, కాలనీ ప్రజలుపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పంచాయితీ కార్యదర్శి గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీ రూపంలో సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అన్ని వర్గాల ప్రజలు హక్కులు, స్వేచ్ఛ, రాజ్యాంగ ఫలాలను పొందుతున్నారని




కొనియాడారు. అంబేద్కర్ జయంతి రోజున దేశవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పెన్నోబులేసు, ఉప సర్పంచ్ రమేష్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు , గ్రామ ప్రజలు,పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ సృష్టికర్త, భారతరత్న బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగాఅనంతపురం లోని జడ్. పి.కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఆల్ మేవా నాయకులు. ఈ సందర్భంగా ఆల్ మేవా జిల్లా అధ్యక్షుడు షేక్షావలి మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం వారి అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేశారని, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం భవిష్యత్ తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. దళితులకు బంగారు భవిష్యత్ ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కర్ అని,ఉద్యమాలకు సాంఘిక సంస్కరణలకే అంబేద్కర్ జీవితం అంకితం అంకితం చేసిన గొప్ప



సంస్కర్త అని అంబేద్కర్ జాతికి చేసిన సేవలు గురించి కొనియాడారు. అంబేద్కర్ సేవలు, పట్టుదల, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమని అంబేద్కర్ బాటలో వారి ఆశయాలకు అనుగుణంగా , రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఎంత ఉందన్నారు. సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషి చరిత్ర ఎన్నటికీ మరువదన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా ఉపాధ్యక్షులు అశ్రఫ్ అలీ, ఫరూక్, హీదాయతుల్లాహ్, అన్వర్, జీలాన్, ఇమ్రాన్, మాఖ్బూల్, అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ శేఖర్ ట్యూషన్ అకాడమి ప్రభంజనం

### - ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో మార్కుల పంట - విద్యార్థులకు శ్రీ శేఖర్ ట్యూషన్ అకాడమీ అభినందనలు

హిందూపురం మేజర్ న్యూస్ఇం: టర్మీడియట్ ఫలితాల్లో హిందూపురంలో ఉన్న 'శ్రీ శేఖర్ ట్యూషన్ అకాడమీ' ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర స్థాయిలో మార్కుల పంట పండించి సత్తా చాటింది. ఎంపీసి, బైపీసీ విభాగంలో టాపర్లను అందించింది. శనివారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదల అయ్యాయి. సీనియర్ ఇంటర్ లో ఎ.సుమనయాదవ్ (990) మార్కులు సాధించింది. కె.శ్రేణిక (990), వి.సుగంధిని రెడ్డి (988), ఎ.సుప్రజ యాదవ్ (984), పి.గంగా ప్రణీత (979), మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ శేఖర్ ట్యూషన్ అకాడమీ యాజమాన్యం అభినందించింది.ఆదివారం సాయంత్రం అకాడమీలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అధ్యాపక బృందంతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ శేఖర్ విద్యాసంస్థల డైరెక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ట్యూషన్ స్థాపించిన ఆరేళ్లలోనే తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల కృషి, నిష్ణాతులైన అధ్యాపకుల బోధన కారణంగానే తమ ట్యూషన్ కు ఇంతటి ఘనవిజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తమ ట్యూషన్ పై



నమ్మకం ఉంచిన విద్యార్థుల తల్లితండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్.త్రివేణి మాట్లాడుతూ ఇంతటి చిన్న వయస్సులోనే డైరెక్టర్ శేఖర్ మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు. కవి, రచయితగా కూడా పేరు గడించారని తెలియజేశారు. చివరగా ఇంతటి విజయాలకు సహకరించిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శోభ, ఎస్.అనిల్ కుమార్, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.నారాయణరెడ్డి , విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపక బృందం పాల్గొని విజేతలకు శాలువాలు, జ్ఞాపికలతో అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన స్థలంలోకి అనుమతి నిరాకరణ..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని బుగ్గ పల్లి గ్రామానికి చెందిన రామమోహన్ , తన అన్న నీడిమామిడిప్పుకు కిచ్చిన రెండు సెంట్లు స్థలంలోకి తమకు హక్కు లేదని గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు అడ్డుకుంటున్నారని జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు సోమవారం తన గోడును వెల్లబోసుకున్నారు. రామమోహన్ తెలిపిన వివరాల మేరకు మా అన్నగారైన నిడిమడప్ప కు ప్రభుత్వం బుగ్గ పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 349 లో 2007 సంవత్సరంలో రెండు సెంట్లు పట్టా ఇచ్చిందని ఇదే గ్రామానికి చెందిన కొంతమంది తెలుగుదేశం నాయకుల అండతో మీకు ఇచ్చిన పట్టా ఫేక్ పట్టా అని అది చెల్లదని, గతంలో పునాదులు వేసిన వాటిని కూడా తొలగించారని తెలిపారు. పుట్టు మూగ అయిన నీమిడిమామిడప్ప పేరుమీద ఆర్డిటి సంస్థ ద్వారా లోన్ తీసుకొని 2023 సంవత్సరంలో గుణాది సైతం వేశామని ఆ గుణాదినీ పెకిలించి వేశారని, ఇదే విషయం పై కోర్టుకు వెళ్ళగా కోర్టు తమకు అనుకూలంగా తీర్పు చెబుతూ శాశ్విత హక్కు కల్పిస్తూ ధ్రువీకరించిందని, కానీ ఆ నలుగురు వ్యక్తులు మరి కొంతమంది నీ కలుపుకొని, మా స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి వీలులేదని మా పై దాడులకు దిగుతున్నారని తెలిపారు. ఈ విషయంపై గతంలో తాసిల్దార్ కు, ఆర్ డి ఓ కు ,జాయింట్ కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేశామని వారు పోలీసులకు సిఫారసు చేయగా వారు పట్టించుకోలేదని తెలిపారు. మా తల్లి గారైన వెంకటలక్ష్మి 85 సంవత్సరాలుకాగా, నాన్న ముత్యాలప్ప 90 సంవత్సరాలు ,నిడిమామిడిప్ప ముగ్గురు ఒకే చిన్న



ఇంట్లో ఉన్నారని ఇందులో పక్కా గృహం నిర్మించుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటే దీనిని అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. కావున మాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

**గ్రామ గ్రామాన దళిత వాడల్లో అంబేద్కర్ చిత్రపటాన్నిభారీ ఊరేగింపు....**

**అధికారులు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు ఘన నివాళులు..**

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం నందు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్,వి హెచ్ పి ఎస్ తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ పార్టీ, సిపిఎం, బిజెపి, జనసేన దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, మండల తాసిల్దార్ కార్యాలయం నందు ప్రభుత్వ అధికారులందరూ పాల్గొని అంబేద్కర్ కు ఘన ఘన నివాళులు అర్పించారు. కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఎంపీపీ ఎంపీటీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ కూ నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, విద్యావేత్త,



సమాజంలో అసమానతలుతొలగించేందుకు అట్టడుగు వర్గాలను చైతన్యం చేసేలా కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని అంబెడ్కర్ విగ్రహం వద్దమాట్లాడుతూ అంబెడ్కర్ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అసమానతలను తొలగించి అందరూ సమానంగా జీవించాలని అందుకు విశేషంగా కృషి చేశారని అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అంబెడ్కర్ ఆశయాలను ముందు తరాలకు తెలపాలని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ దళిత సంఘాల నాయకులు కూడేరు లో పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వెండి రథం వాహనము పై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బాణాసంచాలు పేలుస్తూ డిజె సౌండ్ సిస్టంతో డ్యాన్సులతో అంబేద్కర్ పాటలతో భారీ ర్యాలీలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు లక్ష్మన్న ఆదినారాయణ, దళిత యూత్ సంఘం నాయకులు, వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన రాజకీయ పార్టీలకు అతీతంగా దళిత సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విడపనకల్ మండల పరిషత్ కార్యాలయంలో డా బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం సమసమాజ స్వాప్నికుడు, దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఎంపీపీ కరణం పుష్పావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి సత్యబాబు, భీమిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిగా...
# కూటమి ప్రభుత్వ పాలన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భావిభారత సమాజంలో అసమానతలు రూపుమాపి సమసమాజ స్థాపన కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి అందరికీ ఆదర్శనీయమని, అలాంటి మహనీయుని ఆశయాలను చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కార్యరూపంలో అమలు చేస్తున్నట్లు తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, ప్యారం కేశవానంద, మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్ తెలిపారు. సోమవారం తెదేపా ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తెదేపా కార్యాలయం నుంచి గడియార స్తంభం డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అక్కడ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పుష్పాంజలి ఘటించి కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ విజయభాస్కర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ తన ప్రాథమిక స్థాయి నుంచి చదువుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఎన్నో కష్టాలను అడ్డు తొలగించుకొని ఒక గొప్ప మహనీయుని స్థాయికి ఎదగడం ప్రశంసనీయమన్నారు. సమాజ స్థాపన, అసమానతలు తొలగించడం కోసం ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



ఆశయాలను కార్యరూపంలో అమలు చేసి పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇందులో భాగంగానే అన్ని కులాలు, వర్గాల అభివృద్ధే లక్ష్యంగా రాజకీయంగా అన్ని రకాల పదవులను సమానంగా కట్టబెడుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో ఆచరించి ముందుకు తీసుకుపోవడం మనందరి కర్తవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, మాజీ ఎంపీపీలు కుళ్లాయప్ప, నాగేశ్వరరావు, సుంకర రత్నమ్మ, వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, రవికుమార్, జిల్లా విజిలెన్స్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి, రాంపురం చెన్నప్ప, పెద్దన్న, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, వన్నూరు స్వామి, కృష్ణ, దండా కృష్ణ ప్రసాద్, చంద్ర బోస్, శంకర సుదర్శన్, చాబాల అల్లా బకాష్, కలందర్, ఆమిద్యాల ఆనంద్, ఇంద్రావతి సుధాకర్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని నిర్వీరం చేస్తూ దళితులు, ఆదివాసులు, ముస్లిం మైనార్టీల హక్కుల మీద నిరంతరం అణిచివేత దాడులను కొనసాగిస్తూ హిందుత్వ ఫాసిస్ట్ పరిపాలనను మోడీ ప్రభుత్వం కొనసాగించుచున్నది. మోడీ ఫాసిస్ట్ చర్యలను, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడాని వ్యతిరేకిస్తూ రామిరెడ్డి కాలనీలో సోమవారం సభను నిర్వహించడం జరిగినది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెచ్చిన భారత రాజ్యాంగాన్ని అమలు పరచమని కోరిన వారిని, ఆర్టికల్ 14 సమానత్వం, అర్టికల్ 15 లింగ వివక్ష, ఆర్టికల్ 21భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగంలో ఉన్న హక్కులను అమలుపరచమని కోరిన వారిని అర్బన్ నక్సలైట్లగా తీవ్రవాదులుగా చిత్రీకరిస్తూ అక్రమ కేసులను బనాయిస్తూ జైలలో బంధించి అణిచివేయడం జరుగుతున్నది. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా దండకారణ్యంలో ఆదివాసుల మీద మిలటరీని ఉపయోగించి బూటకపు ఎన్కౌంటర్లు చేయడం జరుగుతున్నది. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కీర్తిస్తూనే వారు తెచ్చిన రాజ్యాంగాన్ని లేకుండా చేసి, దాని స్థానంలో బీజేపీ, విశ్వహిందూ పరిషత్ మనువాద భావజాలాన్ని హిందుత్వ ఫాసిస్ట్ పరిపాలనను మోడీ ప్రభుత్వం దేశంలో అమలు పరచడం జరుగుతున్నది. వక్ఫ్ సవరణ చట్టాన్ని చేయడంతో ముస్లింల హక్కుల మీద బిజెపి ప్రభుత్వ అణిచివేత చర్యలు పరాకాష్టకు చేరుకున్నాయి. వీటన్నిటిని వ్యతిరేకిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ పీడిత ప్రజలందరూ ఐక్యంగా మోడీ హిందుత్వ పాసిస్ట్ పరిపాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం ద్వారానే అడ్డుకోగలుగుతామని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు నియోజకవర్గ కార్యదర్శి ఆశాబీ, ఐ ఎఫ్ టి యు నాయకుడు రాందాస్ మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, రామాంజనేయులు, ఐఎఫ్టియు నాయకులు, హనుమంతు, భాష, నారాయణ, గోపి, జానయ్య తదితరులు పాల్గొనడం జరిగినది.

## మేమంటే గిట్టని వారు మాపై
# అసత్య ఆరోపణలు చేస్తున్నారు

**ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి**

**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మేజర్ పంచాయితీలో తామంటే గిట్టని వారు టిడిపిలో ఒక వర్గం నాయకులు తమపై కక్షతో తామంటే ఓర్వలేక అసత్య ప్రచారం చేయిస్తున్నారని నార్పల ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి తెలియజేశారు. సోమవారం ఉపాధి పనుల వద్ద తనపై వచ్చిన ఆరోపణలకు ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కూలీలకు పనులు పెట్టాలి, ఎవరు తమకు పని పెట్టలేదని అనకూడదనీ, ఇతర ప్రాంతాలకు వలస పోకూడదన్న ఉద్దేశంలో శాతం పెంచానన్నారు. కొందరు నాయకులు పనిగట్టుకొని అధికారులపై ఒత్తిడి తెచ్చి మాపై బురదజల్లే ప్రయత్నం చేశారన్నారు.తమ పంతం నెగ్గించుకోవాలని అడ్డ దారులలో వెళ తున్నారని విమర్శించారు.కొంతమంది చెప్పినట్లు తాను వినలేదని మహిళనని చూడకుండా తనపై పనిగట్టుకొని దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిరోజూ వచ్చే కూలీలు విచారణకు అధికారులు వచ్చినపుడు జాతర ఉండటం వల్ల రాలేక పోయారని తెలిపారు.మరికొందరు కూలీలు కొండలపైకి రాలేనందున వారికి వారి పని సామర్థ్యం మేర ఫోటోలు పెట్టి కూలీ పెట్టాల్సి ఉందన్నారు.తాను ఎక్కువ కూలీలు వ్రాసుకున్నానని ఆరోపించారన్నారు. అధికారులు కొందరు నాయకుల ఒత్తిడి వల్ల ప్రత్యేకించి నాపైనే విచారణలు చేసి తమను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆరోపించారు. చిత్త శుద్ధితో పని చేయాల్సిన అధికారులు నాయకుల మాటలు విని తమను ఇబ్బందుల పాలు



చేస్తున్నారన్నారనీ ఆరోపించారు.

**అధికారులు,నాయకులు కలిసి మానోట్లో దుమ్ము కొట్టకండి...**

ఉపాధి హామీ కూలీలీ నార్పల మేజర్ పంచాయితీలో ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి తమకు పనులు బాగా కల్పిస్తున్నారని కూలీలు తెలిపారు. నాయకులు, అధికారులు మధ్య ఏమైనా ఉంటే మీరు మీరు చుకోవాలని మాలాంటి వారిపై మీ ప్రతాపం చూపడం సరికాదన్నారు.మంచిగా పనులు జరుగుతున్నపుడు ఫీల్డ్ అసిస్టెంట్ ను లేకుండా చేసి తమ నోట్లో దుమ్ము కొట్టద్దని కూలీలు కోరుతున్నారు. కూలీల ఫోటోలు అప్లోడ్ చేయుటలో కొంత సాంకేతిక సమస్యలు ఉన్నాయని,తాము ఎక్కడ ఎవరికి కూడా ఒక రూపాయి డబ్బులు ఇవ్వలేదన్నారు. ఇలాంటి విషయాలు పక్కన పెట్టీ తమకు 10 నెలలుగా ఉపాధిహామి కూలీ బిల్లుకు పడలేదని ముందు అధికారులు ఆ పని చూడాలనీ కోరారు.వెంటనే తమకు బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## టీడీపీలోనే కార్యకర్తలకు భరోసా - మున్సిపల్ మాజీ ఛైర్మన్

పామిడి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తలకు భరోసా ఉంటుందని మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా పేర్కొన్నారు. పట్టణంలోని 10వ వార్డులో బూజుగ రిడి వద్ద సోమవారం సాయంత్రం టీడీపీ సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. కార్యకర్తల సంక్షేమం కోరుకునేందుకు టీడీపీ ముందుంటుందన్నారు. ఏ పార్టీలోనూ లేని విధంగా టీడీపీలో కార్యకర్తలకు ప్రమా దబీమా ఉంటుందన్నారు. అలాగే కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచి విద్య, వైద్యం, ఉద్యోగావకాశాలు ఎన్నో కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యులు నల్లబోతుల శ్రీనివాసులు, పంచాయతీ వార్డు మాజీ సభ్యులు హమాలీ గోపాల్, నాయీబ్రాహ్మణ సాధికార సమన్వయకర్త వెంకటరమణ, టీడీపీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, నాయకులు సుంకప్ప, మల్లికార్జున, ఆనంద్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను స్మరించుకోవాలి



పామిడి, మేజర్ న్యూస్ మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలో సోమవారం గ్రామస్థులు ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలను తహసీల్దార్ శ్రీధర మూర్తి, ఎంపీడీఓ తేజోత్స్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విగ్ర హాల దాత కుమార్రెడ్డిని అభినందించారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి




పామిడి, మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు పామిడిలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణం లోని ఎద్దులపల్లిరోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కరన్నారు. నేడు ఆయన రచించిన రాజ్యాంగంతోనే అందరికీ సంక్షేమ ఫలాలు, రాజ్యాధికారం అందిందన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి యువత నడుంబిగించాలన్నారు. తహసీల్దార్ శ్రీధరమూర్తి, సీఐ యుగంధర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తూర్పింటి మల్లికార్జున, ఎంసీ సుంకన్న, వెంకటయ్య, లాలెప్ప, వెంకటేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

### - ఆరుగురు అరెస్ట్ రూ. 2 వేలు నగదు స్వాధీనం

తాడిపత్రి మేజర్ న్యూస్: మండల పరిధిలోని గన్నెవారిపల్లికాలనీ లోని నాయి బ్రాహ్మణ కాలనీలో వ్యభిచార గృహం పై రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసుల వివరాలు మేరకు ఒక గృహం నందు వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం రావడంతో రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆదివారం వ్యభిచార గృహంపై దాడి చేసినట్లు ఆయన తెలిపారు. దాడిలో భాగంగా ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.2 వేలు నగదు, వాడని ప్యాకెట్స్ సీజ్ చేసి కేసు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



లేపాక్షి మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత ప్రజాస్వామ్య స్ఫూర్తి కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని లేపాక్షి జనసేన నాయకులు లోకేష్ బాలాజీ ఆధ్వర్యంలో లేపాక్షి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జయంతి కేక్ కట్ చేసి అమరహే అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

అమడగూరు: మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకల సందర్భంగా ఆమడ గురు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా స్థానిక కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నేతలతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చౌడేశ్వరి కళ్యాణ మండపం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంఘ సంస్కర్తగా గొప్ప మానవతా మూర్తి బహుజన రాజ్యాధికారం కోసం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమడ గూరులో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ



అధ్యక్షులు ఎల్లంరాజు కార్యదర్శి నరసింహులు ఆర్గనైజర్ రవిచంద్ర ఉపాధ్యక్షులు గంగాధర్ సహాయ కార్యదర్శి రామకృష్ణ గౌరవ అధ్యక్షులు నంజప్ప అమడ గూరు మండల టిడిపి కన్వీనర్ గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు నంజప్ప , సూరి చంద్ర , రామంజీ సురేష్ సచివాల య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి చంద్రమోహన్. ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గంగాధర్ డిక్కీ రాయలసీమ జోన్ ప్రెసిడెంట్ కె.వి రమణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కదిరప్ప ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### - సర్పంచు సాకే తిరుపాల్




రాప్తాడు మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు సాకే తిరుపాల్ అన్నారు . సోమవారం మం డల కేంద్రంలోని రాప్తాడులో పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సాకే తిరుపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ఆర్జీ ఎస్ పథకం ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి , గొర్రెల పెంపకానికి గోకులం షెడ్లు నిర్మాణాలు చేపడుతు న్నాయని అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు అదేవిధంగా గ్రామాల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని తెలిపారు అనంతరం ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రమణారెడ్డి ,సిబ్బంది రవి సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ

లేపాక్షి మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ యువనాయకుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లేపాక్షి గ్రామపంచాయతీ పరిధిలోని సోమిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న 40పేద కుటుంబాల మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు స్వేచ్ఛ హక్కులతో ముందుకెళ్లినప్పుడే వెనుకబడిన తరగతుల కుటుంబాలు బాగుపడతాయని అంతేకాకుండా ప్రతి కుటుంబంలో నుండి చదువుకున్న వారు ఉన్నత స్థానానికి చేరాలని ప్రభాకర్ రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో మారేష్, జోమ్మన్న, శ్రీరామప్ప, రాజశేఖర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఓ మహోన్నత వ్యక్తి

### - మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి



తనకల్లు మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కదిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బి.యస్ మక్బూల్ అహమ్మద్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనుగారిన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచిన ఓ మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. భౌతికంగా మనం మధ్య లేనప్పటికీ నిరంతరం నడిపిస్తున్న మహనుభావుని ఆశయాలతో మన ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు అబ్దుల్ కలాం ,నిజాం, ప్రకాష్ , మాధవరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి సూర్యనారాయణ, హరినాథ్ , మైనార్టీ నాయకులు కొండకమర్ల ముస్తఫా, మెహతాబ్, రియాజ్, డీలర్ నరసింహులు, కుమార్,జగదీష, భయ్యా రెడ్డి, , రఫీ, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

తనకల్లు మేజర్ న్యూస్ బిజెపి మండల అధ్యక్షులు బాబురెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జయచంద్ర, జానకిరాం జిల్లా గిరిజన మోర్చ ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ బాలాజీ, శంకర్ రెడ్డి , ఆంజనేయులు, బాబాఫక్రుద్దీన్,అంజి బిజెపి నాయకులు కార్యకర్తలు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రమణ మహర్షి 75వ ఆరాధనా సందర్భంగా నారాయణ సేవ

### - రమణుని భోదనలు సర్వ మానవాళికి ఆదర్శం

### - చిన్మయ మిషన్ ఆత్మ విధానంద

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నేను ఎవరు అన్న ప్రశ్నను సోదించుకుంటు 17వ ఏటా చితంబరం నుండి అన్ని బవబందాలు తెంచుకొని తీరునమలై కు వెళ్ళిన రమణ మహర్షి జేవితం వారి భోదనలు నేటి తరానికి ఆదర్శం అని చిన్మయ మిషన్ ఆత్మ విధానంద అన్నారు. ఈ దినం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో రమణ మహర్షి వారి 75వ ఆరాధనా సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో స్వామిజి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వామిజి మాట్లాడుతూ కొన్ని కోట్ల మంది లో అరుదుగా వచ్చేది రమణలు జీవితం అని వారు మంచి జ్ఞానీ అని వారి నుంచి మనం ఎన్నో విషయాలు తెలుసుకొని మానవాళి కొనసాగించాలని స్వామిజి కోరారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న నారాయణ సేవ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని అన్నప్రసాదా వితరణ చేసారు. ఈ కార్యక్రమానికి బుట్న అశోక్ కుమార్ దంపతులు, బుట్న గణేష్ చరణ్ ఆర్ధిక సాయం అందించారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే లక్ష్యంగా పని చేద్దాం : ఎంపీడీవో



అమడగూరు మేజర్ న్యూస్, భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలే లక్ష్యంగా పనిచేద్దామని ఎంపీడీవో మునెప్ప పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ బాల వసతి గృహంలో , స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మునెప్ప మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి, సమానత్వం మరియు న్యాయం కోసం అలుపెరగని పోరాటం సాగించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి. ఈ శుభ దినాన్ని మనం జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. గౌరవం కల్పించే జీవన శ్వాస. "జై భీమ్, జై బాపు, అనే నినాదాలు ఆయన స్ఫూర్తిని మన గుండెల్లో నింపి, కుల, మత, లింగ బేధాలను అధిగమించి ఐక్యంగా నడవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ కృష్ణ నాయక్, వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు, వైద్యాధికారిని అపర్ణ, సి హెచ్ ఓ బావ ఫక్రుద్దీన్, పి హెచ్ ఎన్ సూర్య కుమారి, స్టాఫ్ నర్స్ అపర్ణ దేవి, సూపర్వైజర్లు ఇర్ఫాన్ భాష, వర్మ ఆఫీసర్ రాము నాయక్ , ఎఫ్ ఎన్ ఓ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వైయస్సార్ సిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది భారతదేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక న్యాయం రాజరంగాల్లోల్లో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించి భావితరాలు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందరికీ ఆత్మబంధువులు విశ్వ విజ్ఞాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనేక అవార్డుల గ్రహీత నవభారత రాజ్యాంగ నిర్మాత త్యాగశీలి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్సీపి మేధావుల సంఘం అధ్యక్షుడు మాజీ డి ఈ రాజ రెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి రాజు వైయస్ఆర్ పీ నాయకులు పతాంజలి నీలూరి ఈశ్వర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహేష్ , మహమ్మద్ రఫీ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి సిపిఎం కార్యాలయం లోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఒక సామాజిక రుగ్మతను రూపుమాపడానికి చట్టం చేస్తే సరిపోదు. చట్టాన్ని గౌరవించడం సామాజికామోదం పొందడం కార్యరూపంలోకి రావడం ముఖ్యమని కులం పేరిట వివక్ష చూపించడం మనిషి చేయదగ్గది కాదనీ వివక్షకు తావు లేని సమానత్వ సమాజం కోసం అంబేద్కర్ కలగన్నారన్నారు. కోణాన్ని విశ్లేషిస్తూ అంటరానితనం గురించి అణగారిన వర్గాల గురించి డా. అంబేద్కర్ మొదటి ప్రసంగ పాఠంలో అణగారిన వర్గాలకు రాజకీయ అధికారాలు ఎందుకు అవసరమో తెలియజేసి అంటరాని వారి బతుకుల్ని ప్రపంచం దృష్టికి తీసుకొచ్చారు. రెండవ ప్రసంగంలో ఉద్యోగరంగంలో అంటరాని వారు ప్రవేశం కోసం ఒక ప్రత్యేక ప్రతిపత్తి తీసుకురావడానికి దృష్టి సారించాలని నొక్కి చెప్పారు. మూడవ ప్రసంగంలో అల్ప సంఖ్యాకుల్లో అణచివేతకు గురైన తరగతి వారి సంరక్షణ ఆవశ్యకత గురించి మాట్లాడారు. డా. అంబేద్కర్ ప్రసంగాలు ఒక వాస్తవికతనూ అందరి



ముందు పెట్టినట్లయిందనీ ఒక ప్రాతినిధ్యాన్ని ప్రతిఫలించి భవిష్యత్తుకు బాటలు వేసింది. ప్రపంచ చరిత్ర తెలిసిన అంబేడ్కర్కైకి చిన్న విషయంగా కనిపించే ప్రతి సామాజిక కోణాన్ని లోతుగా విశ్లేషించి బట్టబయలు చేసి పరిష్కారాలు సూచించారు. కానీ బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ వీటిని అన్నిటిని మూటగట్టి అటకెక్కించడానికి ప్రయత్నాలు చేస్తున్నాదాని తిప్పి కొట్టడానికి ప్రజలందరూ ఐక్యంగా తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి బ్యాల్లా అంజి, కొత్తచెరువు కార్యదర్శి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి వెంకటేష్ పార్టీ సభ్యులు ప్రమీల ,నూర్జహాన్, శోభ, పుష్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు భరత్ కుమార్

నల్లచెరువు మేజర్ న్యూస్ : బలుగు బలహీన వర్గాల పేదల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు భరత్ కుమార్ తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేకు కోసి ఒకరికొకరు తినిపించుకున్నారు. భారత అనే రాజ్యాంగ నిర్మాతగా. స్వతంత్ర భారత్ తొలి న్యాయశాఖ మంత్రిగా. ఆధునిక సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని స్మరించుకున్నారు. ఈవి రమణ,ఆనంద్,ఏవి రమణ,అంజినప్ప, అంజి,తిరుపాల్,వెంకట స్వామి, కళ్యాణ్, సోము,నాగరాజు ఓరువాయి సర్పంచ్ శంకర, సీపీయం శ్రీరాములు,శీనా తదితరులు పాల్గొన్నారు.

### ఘన నివాళులు

నల్లచెరువు మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలును ప్రభుత్వ అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ నారాయణ స్వామి నెత్రుత్వంలో ఘనంగా నిర్వహించారు.మండల రెవ్యూన్యూ అధికారి కార్యలయం లో ఏమార్వో రవికుమార్ ఆధ్వర్యంలో



రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఆయన సేవలను స్మరించుకొని. ఆయన ఆశయసాధన. సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని. ఆ మహాశాయని వాక్కు స్ఫూర్తిగా బలుకు బలహీన వర్గాల ఆత్మగౌరవం. ఆత్మస్థైర్యాన్ని నిలపడానికి అంకిత భావంతో మనమందర కలిసి కృషి చేయాలి అన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ పంచరత్నం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. పలు కార్యక్రమాల్లో ఎంపీటీసీలు. కోనపల్లి నరసింహారెడ్డి. భాస్కర్ రెడ్డి. లక్ష్మీ రామాంజి. ఏపీ ఓ మంజునాథ్. రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి. వీఆర్వో శ్రీనివాసులు. ఫీల్డ్ అసిస్టెంట్ నరేంద్ర కార్యలయ సిబ్బంది పతి.రవి. బాలాజీ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అగళిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి లో అంబేద్కర్ యువక సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వాడవాడలా యువకులు మహిళలు బాలికలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలీలోని అంబేద్కర్ విగ్రహానికి ముందు రోజు రాత్రి నుంచి ఊరంతా రంగురంగుల పేపర్ తోరణాలతో, మామిడి ఆకుల తోరణాలతోనూ, రకరకాల పూలలతో విద్యుత్ దీపాల అలంకరణతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పార్టీల రాజకీయ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు , దళిత అధికారులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహిళలు యువతులు 108 కళశ లతో పురవీధుల గుండా ఊరేగింపుగా వచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. . అనంతరం అంబేద్కర్ యువక సంఘం తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



## పంచాయతీ అభివృద్ధికి తోడ్పడండి : ఎంపీడీఓ

పామిడి, మేజర్ న్యూస్ : పంచాయతీ అభివృద్ధికి ప్రజలు తోడ్పాటునందించాలని పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ ఆవరణంలో సోమవారం ఈఓ గోపాల్ నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీఓ తేజోత్స్న మాట్లాడారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. అప్పుడే ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వీలవుతుందన్నారు. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిక్కిలి రంగనాయకులు, జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత వైద్య శిబిరం..

గుమ్మగట్ట(రాయదుర్గం), మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత 135వ జయింతి సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసుల సూచనతో రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం తాళ్లకేర గ్రామానికి చెందిన ఎస్సీ యువతీ, యువకుల ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ సీఐ వెంకటరమణ, టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశమానవాళికి స్వేచ్ఛా హక్కులను కల్పించిన రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యువత ఇలాంటి సమాజహిత కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని రూరల్ సీఐ అన్నారు. జయంతి, వర్ధంతి వేడుకల్లో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతోనే సరిపోదని బావించిన మా మండల ఎస్సీ యువత డా. బీఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచి, సమాజ శ్రేయస్సు కోరి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఆదర్శంగా నిలిచారని కాలవ సన్నన్న యువతను కొనియాడారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు ఎస్సీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేశులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈశ్వరయ్య, గుమ్మగట్ట పంచాయితీ కార్యదర్శి భీమేష్, టీడీపీ మండల కన్వీనర్ గిరిమల్లప్ప, వీరాపురం సర్పంచ్ నాగరాజు, హనుమంతరెడ్డి, సత్తిరెడ్డి, శ్రీరాములు, పాలయ్య, రామప్ప, ఓబుళేసు, బద్రి, రామకృష్ణ, వీర భద్రప్ప తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం పోరాడుతాం

### – ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక కలెక్టరేట్ ఎదుట అసోసియేషన్ నుంచి వందలాది మందితో దళితులు, కార్మికులతో సంగమేశ్వర సర్కిల్ మీదుగా పాతూరు ,విజయ క్లాత్ అంబేద్కర్ విగ్రహం వరకు జై భీమ్ ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి.తిరుపాలు మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ తన జీవితమంతా కుల వివక్షత,అంటరానితనాన్ని నిర్మూలించాలని,నిత్యం అవమానాలకు, బానిసత్వానికి, అన్యాయానికి, దోపిడీకి గురౌతున్న బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపాడానికి రాజ్యాంగం రచించారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ఆయన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. అయన స్ఫూర్తితో దళితులు, దళిత కార్మికులు హక్కుల సాధన కోసం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు డా.చెన్నోళ్ల తిరుపాలు, వ్యవస్థాపక అధ్యక్షులు అజయ్ బాబు, ఉపాధ్యక్షులు సురేష్ బాబు, ఓబులేసు, జూటూరు పెద్దన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణి

శింగనమల,మేజర్ న్యూస్ : టిడిపి అధిష్టానం ఆదేశాలు మేరకు 2024-26 టిడిపి సభ్యత్వ కార్డులను శింగనమల మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో టిడిపి నాయకులకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా వున్న ఏ రాజకీయ పార్టీ కార్యకర్తకు కల్పించని సముచిత స్థానం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక స్థానం కల్పించిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, ఎన్నో టీడీపీ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలియజేశారు. టిడిపి సభ్యత్వం కలిగిన శ్రేణులుకు భీమా సౌకర్యంతో పాటు, పిల్లల చదువులకు, ఉద్యోగ కల్పన జరుగుతుందని తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన రోజు నుంచి కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అంతేగాకుండా సమాజంలో కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ టీడీపీ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ,



రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు,టిడిపి జిల్లా నాయకులు గోరంట్ల మారుతీ నాయుడు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి,చెరువు ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,ఐటిడిపి బోయ మునెంద్ర,కాయల శంకర్ ,నాయకులు చాకలి వెంకటేష్ ,మాసూల చంద్ర,ప్రకాష్ ,పెద్ద నాగముని,బోయ రాముడు,డీలర్లు శివ,మసూద్ వలి,సత్య,శంకర్ రాయల్ ,రాజబాబు,మిట్టా పవన్ ,ముంతా వెంకటేష్ ,మహేష్ యాదవ్ ,సురేష్ యాదవ్ ,వడ్డే అంజి,బోయ సురేష్ ,బోయ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ కంటే సమానత్వం ముఖ్యమని తెలిపిన మహానుభావుడు.. డా. బి.ఆర్ అంబేద్కర్

### – సీఐ శివగంగాధర్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్:స్వేచ్ఛ కంటే సమానత్వం ముఖ్యమని తెలిపిన మహానుభావుడు? డా.బి.ఆర్ అంబేద్కర్ అని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం రూరల్ పరిధి లోని సజ్జలదిన్నె, బుగ్గ లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సజ్జలదిన్నె, బుగ్గ గ్రామ దళిత



సంఘ నాయకులు పాల్గొన్నారు.